# మనం
## ఖమ్మం
### భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

శుక్రవారం । 13 । అక్టోబర్ । 2023 । పేజీలు : 13




## పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్
### సి విజిల్ యాప్ పై యువతలో విస్తృత అవగాహన కల్పించాలి



**ముదిగొండ, అక్టోబర్ 12( మనం న్యూస్):** సి విజిల్ యాప్ పై యువతలో విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్ ముదిగొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, లక్ష్మీపురం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలల్లో పోలింగ్ కేంద్రాల తనిఖీలు చేశారు. ప్రతి బూత్ లెవల్ అధికారి వారి పరిధిలో కనీసం 50 మంది యువతను ఎంపిక చేసి, సి విజిల్ యాప్ డౌన్లోడ్ చేసుకునేలా చూడాలని, యాప్ పై అవగాహన కల్పించాలని అన్నారు. ఉపాధ్యాయులు సి విజిల్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని ఆయన అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఎంతమంది క్రొత్త ఓటర్లుగా నమోదు అయింది, ఎంతమంది ఓటర్లు షిఫ్ట్ అయింది, డూప్లికేట్ ఓటర్లు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటించాలని, ప్రచార సంబంధ హోర్డింగులు, పోస్టర్లు, గోడ వ్రాతలు తొలగించాలని ఆయన తెలిపారు.

# గెలుపే లక్ష్యంగా..



## అసెంబ్లీ ఎన్నికల ఇన్‌ఛార్జీల నియామకం

-అభ్యర్థుల గెలుపు బాధ్యతలు అప్పగింత
-ఉమ్మడి జిల్లాలో 6 నియోజకవర్గాలకు ప్రకటన
-ఉత్తర్వులు జారీ చేసిన సిఎం కేసీఆర్



**ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గెలుపే లక్ష్యంగా సిఎం కేసీఆర్ పావులు కదుపుతు న్నారు. అందులో భాగంగానే ఆరు నియోజక వర్గాలకు బిఆర్ఎస్ అసెంబ్లీ ఎన్నికల ఇన్‌ఛార్జి లను ప్రకటించారు.**

వివరాలు 2లో..

# బిఆర్ఎస్‌కు ఓటెందుకెయ్యాలి..?



-సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క ప్రశ్న
-దళితబంధు పేరుతో మోసం

## -ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని ఉద్ఘాటన

**మధిర, అక్టోబర్ 12(మనం న్యూస్):** బిఆర్ఎస్ పార్టీకి కేసిఆర్, కేటీఆర్ కు ప్రజలు ఓటు ఎందుకు వేయాలి అని సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క ప్రశ్నించారు. మధిరలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలను మోసం చేసేందుకే దళిత బంధు, బీసీ బందు, గృహలక్ష్మి అమలు చేసినట్లు నటిస్తున్నారని విమర్శించారు. దళిత లను మోసం చేసినందుకు అధికారులు ఎక్కడ కనిపించినా నిలదీయండని అన్నారు. దళిత బంధు నిధులు 17,700 కోట్లు రూపాయలు బడ్జెట్ నుండి విడుదలైనా కూడా ఎందుకు ఇప్పటివరకు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని ప్రశ్నించారు. బ్యాంకులో రుణమాఫీ అయినట్టు మెసేజ్ పంపిస్తూ ప్రజలను మోసం చేస్తున్నందుకు ఓటు వెయ్యాలా అని ప్రశ్నించారు. ఇలాంటి మోస పూరితమైన ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మొద్దు. రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. ఆరు గ్యారెంటీలను అధికారంలో కి వచ్చిన ఆరు నెలలు లోపు అమలు చేస్తా అని, తాము ఇచ్చే గ్యారెంటీ కార్డును జాగ్రత్తగా దాచి ఉంచుకోవాల్సిందిగా కోరారు. ఏ అధికారి చుట్టూ ఏ నాయకుడు చుట్టూ తిరగనవసరం లేదన్నారు. బిఆర్ఎస్ నాయకులు కొందరు చెప్పినట్లుగా పులి వస్తుందంటున్నారు, పులి నుండి తెలంగాణ ప్రజలను ఎలా రక్షించుకోవాలో పులిని ఎలా బోన్లు పెట్టాలో మాకు తెలుసునని అన్నారు.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పక పాటించాలి

## – జిల్లా ఎన్నికల అధికారి; కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 12 (మనం ప్రతినిధి):** ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అన్ని రాజకీయ పార్టీలు తుఃచ తప్పక పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయపు మిని సమావేశపు హాలులో ఎన్నికల ప్రవర్తనా నియమావళి , నూతనంగా ఓటుహక్కు నమోదు , పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయలు కల్పన , దివ్యాంగులు , 80 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులకు ఇంటి నుండే ఓటుహక్కు వినియోగించుకునే సౌలభ్యత , ఓటరు స్లిప్పులు పంపిణి తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అక్టోబర్ 31 వ తేదీ వరకు ఓటుహక్కు నమోదుకు అవకాశం ఉన్నందున అర్హులను ఓటుహక్కు నమోదుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు . ఎన్నికలు నిష్పక్షపాతంగా , నిజాయితీగా ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నిర్వహించుటలో పిర్యాదులు చేసేందుకు 24 గంటలు పనిచేయు విధంగా 1950 కంట్రోల్ నెంబరు , అలాగే సి విజిల్ యాప్ అందుబాటులో ఉన్నట్లు చెప్పారు . వచ్చిన పిర్యాదులు తక్షణ పరిష్కారానికి



చర్యలు తీసుకుంటామని చెప్పారు . ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అన్ని రాజకీయ పార్టీలు తు.చ. తప్పక పాటించాలని చెప్పారు . ప్రచారానికి సంబంధించి సభలు , సమావేశాలు , ర్యాలీలు , మైకులు ఏర్పాటు తదితర వాటికి సువిధ సింగిల్ విండో ఆన్లైన్ యాప్ ద్వారా అనుమతులు తీసుకోవడానికి అవకాశం ఉన్నట్లు చెప్పారు . ఫ్లైయింగ్ స్క్వాడ్ టీములు పటిష్ట పర్యవేక్షణ చేస్తున్నాయని 50 వేలకు మించి నగదు , విలువైన వస్తువులతో రవాణా చేయునపుడు ఆధారాలను అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు . సరైన ఆధారాలు చూపకపోతే సీజ్ చేస్తామని తదుపరి ముగ్గురు అధికారులతో ఏర్పాటు చేసిన కమిటీ సిఫారసు మేరకు పట్టుబడిన 2లో..

# రాబోయే ఇందిరమ్మ రాజ్యంలో సత్తుపల్లిని జిల్లా చేస్తాం

**– డిసెంబర్ 9 నుంచి తెలంగాణలో కాంగ్రెస్ పాలన**
**– బీఆర్ఎస్ కు ఎన్నికలప్పుడే ప్రజలు గుర్తొస్తారు**
**– ఆ పార్టీ నాయకులది అధికార మదం**
**– మీ ఎమ్మెల్యే ఇచ్చిన మాట నిలబెట్టుకోరు**
**– కొండూరు పాదయాత్ర ముగింపు సభలో పొంగులేటి శ్రీనివాస రెడ్డి**



**సత్తుపల్లి, అక్టోబర్ 12(మనం న్యూస్):** త్వరలో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని, కచ్చితంగా సత్తుపల్లిని ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేస్తామని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ గెలుపును ఆకాంక్షిస్తూ సత్తుపల్లి నియోజకవర్గంలో ఆ పార్టీ నియోజకవర్గ నాయకులు కొండూరు సుధాకర్ నిర్వహించిన ప్రజా పాదయాత్ర గురువారం ముగిసింది. తల్లాడ నుంచి సత్తుపల్లి వరకు ఐదు మండలాల్లో ఎనిమిది రోజుల పాటు 140కి.మీ.లు కొనసాగిన ఈ పాదయాత్ర బహిరంగ సభకు పొంగులేటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతకుముందు సాయంత్రం పట్టణంలో కొనసాగిన యాత్రలో నడిచి ఉత్సాహం నింపారు. అనంతరం బహిరంగ సభలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. డిసెంబర్ 9వ తేదీన తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయబోతుంది. అని అన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను నెరవేర్చి చూపుతాం అని తెలిపారు. వృద్ధులకు, మహిళలకు, రైతు సోదరులకు, నిరుద్యోగులకు ఇందిరమ్మ రాజ్యంలో న్యాయం జరుగుతుంది అని స్పష్టం చేశారు. తెలంగాణ బిడ్డలు ఆత్మహత్యలు చేసుకోవద్దు అని, ఆత్మ గౌరవాన్ని కాపాడాలని భావించి సోనియమ్మ తెలంగాణ ఇచ్చారని, మీ ఓట్లతో కాంగ్రెస్ పార్టీని గెలిపించి అధికారంలోకి వచ్చేలా చూడాలని కోరారు. ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తర్వాత మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తాం అని ప్రకటించారు.

**– ప్రజలకు ఆశలు పెట్టి.. ఇప్పుడు కోడ్ సాకు...**

దళిత బంధు, డబుల్ బెడ్ రూమ్, గృహ లక్ష్మి ఇలా అనేక రకాల ఆశలు పెట్టి ఇప్పుడు కోడ్ అడ్డు వచ్చింది అంటూ వదిలేశారని పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఎన్నికల అప్పుడే ప్రజలు గుర్తుకు వస్తారని, ఈ ఐదేళ్ల పాటు ఏం చేశారని ఆయన ప్రశ్నించారు. ఇప్పటివరకు అధికారంలో ఉన్న పార్టీ చెప్పిన మాట చెప్పకుండా మోసం చేసిందని విమర్శించారు. అధికార మదంతో అధికార పార్టీ ఎమ్మెల్సీ మాట్లాడిన తీరు ప్రజలు గమనించారని, వారి అహంకారానికి పరాకాష్టకు ఆ మాటలే నిదర్శనమని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యంలో యాదవ కులస్థులకు న్యాయం చేస్తాం అన్నారు.

**– స్థానిక ఎమ్మెల్యే ఓటమి ఖాయం**

మీ స్థానిక ఎమ్మెల్యే కూడా ఇచ్చిన మాట నిలబెట్టుకోరని పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు.బీఆర్ఎస్ నేతలకు ఎన్నికల అప్పుడే ప్రజలు గుర్తుకొస్తారు.. వారి మాయ మాటలు సమ్మకండి... అని అన్నారు. సత్తుపల్లిలో బిఆర్ఎస్ నేతల అరాచకాలు ఎక్కువయ్యాయి... అని. అధికార మదంతో విర్రవీగుతున్నారు అని తెలిపారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ కు ఎన్నికల్లో పరాభవం తప్పదు అని ఎద్దేవా చేశారు. సత్తుపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి కనివిని ఎరుగని రీతి మెజార్టీతో గెలవబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు.

**– సత్తుపల్లికి ఎంతో చేస్తాం...**

ఇందిరమ్మ రాజ్యంలో సత్తుపల్లిని జిల్లా చేస్తాం అని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభయమిచ్చారు. ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేస్తామని తెలిపారు. స్థానికులకే సింగరేణి ఉద్యోగాలని అన్నారు. నియోజక వర్గంలోని ప్రతి మండలంలో అర్హులు అయిన ప్రతి ఒక్కరికీ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయిస్తామని, 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రులు ఏర్పాటు చేయిస్తామని తెలిపారు.

# గెలుపే లక్ష్యంగా..

**అసెంబ్లీ ఎన్నికల ఇన్‌ఛార్జీల నియామకం**

–అభ్యర్థుల గెలుపు బాధ్యతలు అప్పగింత
–ఉమ్మడి జిల్లాలో 6 నియోజకవర్గాలకు ప్రకటన
–ఉత్తర్వులు జారీ చేసిన సిఎం కేసీఆర్



**ఖమ్మం, అక్టోబర్ 12(మనం బ్యూరో):** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గెలుపే లక్ష్యంగా సిఎం కేసీఆర్ పావులు కదుపుతున్నారు. అందులో భాగంగానే ఆరు నియోజకవర్గాలకు బిఆర్ఎస్ అసెంబ్లీ ఎన్నికల ఇన్‌ఛార్జిలను ప్రకటించారు. ఈ మేరకు గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. మధిర నియోజకవర్గానికి మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, వైరాకు ఎంపీ నామ నాగేశ్వరరావు, సత్తుపల్లికి రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధిరెడ్డి, అశ్వారావుపేటకు డిసిఎంఎస్ చైర్మన్ రాయల శేష గిరిరావు, ఇల్లందుకు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, భద్రాచలం నియోజకవర్గానికి ఎంఎల్‌సి తాతా మధు ఇన్‌ఛార్జిలుగా వ్యవహరించనున్నారు. పాలేరు, కొత్తగూడెం, పినపాక, ఖమ్మం నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జీలను ప్రకటించలేదు. ఖమ్మంలో మంత్రి పువ్వాడ ఉన్నారు కాబట్టి ఇక్కడ ఎన్నికల ఇన్‌ఛార్జి అవసరం ఉండకపోవచ్చు. పినపాకలోనూ ప్రభుత్వ విప్ రేగా కాంతారావుకు అదే పరిస్థితి. కొత్తగూడెంలో మాత్రం ఇటీవల ఇన్‌ఛార్జి హోదాలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పర్యటనలు జరిపారు. అక్కడ పార్టీ నాయకులతో మమేకమయ్యారు. కేసీఆర్ ఎందుకు అధికార ప్రకటన చేయలేదనేది అర్థంకాని విషయం. పాలేరుకూ ఇన్‌ఛార్జి లేరు. ఈ నియోజకవర్గాలకు రేపో, మాపో ఇన్‌ఛార్జిలను ప్రకటించే అవకాశాలు ఉండొచ్చు.

**ఖమ్మం జిల్లా అధ్యక్షుడికి భద్రాచలం బాధ్యతలు**

బిఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్‌సి తాతా మధుకు భద్రాచలం నియోజకవర్గం బాధ్యతలు అప్పగించారు. ఖమ్మంలో ఐదు నియోజకవర్గాలుండగా తాతా మధును భద్రాచలం ఎందుకు పంపించారనేది అంతుపట్టిని ప్రశ్న. జిల్లా నేతలతో ఆయనకు అంతగా పొసగకనే భద్రాచలం పంపించినట్లు ప్రచారం జరుగుతోంది. గతంలో పాలేరు నియోజకవర్గంలో ఓ కార్యక్రమం ప్రారంభోత్సవం సందర్భంగా ఫ్లెక్సీల ఏర్పాటు విషయమై అధికారులపై తాతా మధు కోప్పడ్డారు. అదే సందర్భంలో అన్ని నియోజకవర్గాల్లోనూ ఆయన అధ్యక్షుడి హోదాలో పర్యటించినా భద్రాచలం కొత్తగూడెం జిల్లాకు పంపడం వెనుక బలమైన కారణమే ఉందనేది రాజకీయ విశ్లేషకుల వాదన. గత ఎన్నికల్లో ఇల్లందుకు ఇన్‌ఛార్జిగా తాతా మధు వ్యవహరించారు. అక్కడ అధికార పార్టీ ఓడిపోయింది. ఈ సారి భద్రాచలం బాధ్యతలు చూస్తున్నారు. అక్కడ పార్టీని, అభ్యర్థిని ఎలా గట్టెక్కిస్తారనేది కొద్ది రోజుల్లోనే తెలియనుంది.

**గెలుపు కోసమే పువ్వాడకు మధిర బాధ్యతలు**

ఈసారి ఎలాగైనా మధిరలో పాగా వేసేందుకు కేసీఆర్ ముందస్తు వ్యూహంగా మంత్రి అజయ్‌కు అక్కడి బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తోంది. సిఎం అనుమతి మేరకు కోఆర్డినేటర్‌గా మాజీ ఎంఎల్ఏ, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ కొండబాల కోటేశ్వరరావును మంత్రి పువ్వాడ నియమించారు. సిపిఎంలో ఉన్నప్పుడు రెండు సార్లు, టిఆర్ఎస్‌లో ఒకసారి మొత్తంగా మూడు సార్లు ఓడిపోయిన లింగాల కమల్‌రాజుపై ఆ నియోజకవర్గంలో సానుభూతి ఉంది. రెండోసారి బిఆర్ఎస్ టికెట్‌పై తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. అదే సందర్భంలో బలమైన ప్రత్యర్థిని ఢీకొట్టుకుంటున్నారు. ఇవన్నీ చూసే మంత్రి పువ్వాడకు మధిర బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్‌తో వామపక్షాల పొత్తు కుదరడంతో బిఆర్ఎస్‌కు మైనస్‌గా కనబడుతోంది. దీంతో పాటు బిఆర్ఎస్ నాయకులు బొమ్మెర రామ్మూర్తి రెబల్ అభ్యర్థిగా బరిలోకి దిగుతానని ప్రకటించడంతో కొన్ని ఓట్లు చీలే అవకాశాలు కన్పిస్తున్నాయి. వీటిని మంత్రి ఎలా ఢీకొని మధిరలో కమల్‌రాజును గెలిపించి గులాబీ జెండా ఎగురవేస్తారనేది చూడాలంటే కొన్ని రోజుల వరకు ఆగాల్సిందే.

**సమర్థవంతంగా బాధ్యతలు నిర్వరిస్తున్న వద్దిరాజు**

ఇల్లందు బాధ్యతలు చూస్తున్న రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఇప్పటి వరకు సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నట్లు కనిపిస్తోంది. ఇల్లందు ఎంఎల్ఏ హరిప్రియపై తీవ్ర వ్యతిరేకత వస్తున్న నేపథ్యంలో అసంతృప్తిగా ఉన్న నేతలను బుజ్జగించి పార్టీ గెలుపు కోసం రవిచంద్ర తీవ్ర ప్రయత్రాలు ప్రారంభించారు. అందులో భాగంగానే పట్టణంలో బలమైన అనుచరవర్గాన్ని కలిగి ఉన్న మడత వెంకట్‌గౌడ్‌ను పార్టీలోకి చేర్చుకుని సక్సెస్ అయ్యారు. అయితే ఇంకా ఎంఎల్ఏపై పలు మండలాల్లో వ్యతిరేకత కనబడుతున్న నేపథ్యంలో వద్దిరాజు రవిచంద్ర ఎలాంటి పాత్ర పోషిస్తారనేది వేచి చూడాల్సిందే.

# బిఆర్ఎస్‌లో చేరికలు

**కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం**



**బోనకల్, అక్టోబర్ 12(మనం న్యూస్):** దళిత బంధు పైలెట్ ప్రాజెక్టుగా బొనకల్ మండలాన్ని ఎంపిక చేసినందుకు కృతజ్ఞతగా బోనకల్ మండలం ఆళ్లపాడు గ్రామంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్‌లోకి 40 కుటుంబాలు చేరాయి. పార్టీలో చేరిన వారికి జెడ్పీ ఛైర్మన్, బిఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు పార్టీ కండువా కప్పి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పక పాటించాలి

(మొదటి పేజీ తరువాయి)

నగదు , వస్తువులను విడుదల చేస్తామని చెప్పారు . ప్రైవేట్ వ్యక్తుల స్థలాల్లో ప్రచార సామాగ్రి ఏర్పాటుకు తప్పని సరిగా అనుమతి పత్రం తీసుకోవాలని , అనుమతి పత్రం లేకుండా తొలగిస్తామని చెప్పారు . పోలింగ్ ప్రక్రియకు ఐదు రోజులు ముందు నుండి బిఎలీల ద్వారా ఓటరు స్లిప్పులు పంపిణీ చేస్తామని చెప్పారు . దివ్యాంగ ఓటర్లను మార్కింగ్ చేశామని , ఇంకనూ ఎవరైనా మార్కింగ్ చేసుకోకపోతే తక్షణమే మార్కింగ్ చేసుకోవాలని చెప్పారు . పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాలైన మంచినీరు , విద్యుత్ , మరుగుదొడ్లు , ర్యాంపు , వీల్చైర్ వంటి సదుపాయాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు . ఎక్కడైనా ఏర్పాట్లు లేనట్లు మీ దృష్టికి వస్తే తెలియచేయాలని సూచించారు . ఈవియంల ర్యాండమైజేషన్ ప్రక్రియ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేపడతామని అట్టి సమాచారాన్ని అందచేస్తామని చెప్పారు . రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు ప్రచార కార్యక్రమాలకు అనుమతి లేదని చెప్పారు . ఈ సందర్భంగా నియోజకవర్గ రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలను తెలియచేశారు . పినపాకకు మణగూరు తహసిల్దార్ కార్యాలయం , ఇల్లందుకు ఇల్లందు తహసిల్దార్ కార్యాలయం , కొత్తగూడెంకు కొత్తగూడెం ఆర్డీఓ కార్యాలయం , అశ్వారావుపేటకు అశ్వారావుపేట తహసిల్దార్ కార్యాలయం , భద్రాచలంకు సబ్ కలెక్టర్ కార్యాలయం , భద్రాచలంలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు . ఊ ఈ సమావేశంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు దారా ప్రసాద్ , డిటి రంగప్రసాద్ , ఆమ్ ఆద్మీ పార్టీ నుండి యం ప్రభాకర్రావు , బిజెపి నుండి లక్ష్మణ్ అగర్వాల్ , బిఆర్ఎస్ నుండి షేక్ అన్వర్ , సిపిఐ నుండి వై శ్రీనివాసరెడ్డి , సిపిఐ ( ఎం ) నుండి అన్నవరపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# గోవిందాపురం ఏ గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ లో 50 కుటుంబాలు చేరారు అనటం హాస్యాస్పదం

**బోనకల్, అక్టోబర్12 (మనం న్యూస్):** మీరు పెట్టిన మీటింగ్ దగ్గరికి మొత్తం కలిపినా 50 మంది గ్రామ ప్రజలు హాజరు కాలేదు .50 కుటుంబాలు చేరినాయా మీ పార్టీలో, గోవిందాపురం ఏ గ్రామానికి మీరు ఏమి చేశారని పార్టీలో చేరతారు. ఏనాడైనా మీరు గోవిందాపురం గ్రామ అభివృద్ధిలో సహకరించినారా.గోవిందాపురం నడిబొడ్డిలో ఉన్న పాఠశాల శిథిలావస్థకు చేరుకొని ఉంటే మీ నిధులు ఏమైనా కేటాయించినారా. దళిత బంధు పేరు చెప్పి ఆశలు కల్పించి మాయ మాటలు చెప్పి పబ్బం గడుపుకుంటున్నారు తప్ప ప్రజల గురించి ఆలోచించటం లేదు. ఎలక్షన్ కోడ్ వచ్చేముందు దళిత బంధు మీకు గుర్తు వచ్చిందా, 9 సంవత్సరముల నుంచి ఏమి చేశారు. గ్రామంలో ఒక డబుల్ బెడ్ రూమ్ అయినా ఇచ్చారా మీరు. గ్రామానికి రహదారి సౌకర్యం లేదని ఎన్నోసార్లు విన్నవించిన పట్టించుకోలేదు. మీరు చెప్పే మాయ మాటలు గోవిందాపురం గ్రామ ప్రజలు నమ్మరు. మీరు పార్టీలో చేరారు అని చెబుతున్న చెబుతున్న వారు అందరూ బి ఆర్ ఎస్ పార్టీ వారే. ఒక్క ఇద్దరు తప్ప. నా దగ్గర సభ్యత్వంలో ఆధారాలు చూపిస్తా. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు మరియు భట్టి విక్రమార్క గారి ఆధ్వర్యంలో మధిర నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ జెండా ఈసారి కూడా ఎగరటం ఖాయం. ఖమ్మం జిల్లాలో పదికి పది స్థానాలు కాంగ్రెస్ పార్టీ సాధించటం ఖాయం. గోవిందాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి 150 ఓట్లు మెజార్టీ చూపించటం ఖాయం .



# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన అడిషనల్ కలెక్టర్

**కారేపల్లి రూరల్, అక్టోబరు 12 (మనం న్యూస్):** ఖమ్మం జిల్లా అడిషనల్ కలెక్టర్ సత్యప్రసాద్ గురువారం కారేపల్లి మండలంలో పర్యటించి, పోలింగ్ నిర్వహించే పాఠశాలలను సందర్శించారు. మండల పరిధిలోని మాణిక్యారం, ఎర్రబోడు, గాదెపాడు, చీమలపాడు, బాజు మల్లాయిగూడెం, బోటి తండా, పాటిమీద గుంపు, జైత్రాం తండా, రేలకాయలపల్లి గ్రామాలలోని 13 పోలింగ్ నిర్వహణ కేంద్రాలను సందర్శించి, అక్కడి సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కొన్ని పాఠశాలల వద్ద టాయిలెట్లు అపరిశుభ్రంగా ఉన్నాయని, పోలింగ్ కేంద్రాల వద్ద మూత్రశాలలు, మరుగుదొడ్ల పరిశుభ్రంగా ఉంచడంతో పాటు అక్కడ పనిచేసే ఎన్నికల అధికారులకు, సిబ్బందికి, ఓటర్లకు మంచినీటి సౌకర్యం కల్పించాలని మండల అధికారులను ఆదేశించారు. పోలింగ్ నిర్వహించే గదులను ఫర్నిచర్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ వంకాయల సురేష్, ఎంపీడీవో ఎం. చంద్రశేఖర్, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.



# కెసిఆర్ గజ దొంగ

..బిజెపి అధికారం లోకి వచ్చాక జైలుకు పోతాడు
..మోడీ ఏ ఒక్క గజదొంగ ను కూడా వదలడు
..బి.ఆర్.ఎస్ కు ఓటు వేస్తే అది కాంగ్రెస్ కు వేసినట్టే
..విలేకరుల సమావేశంలో బిజెపి ఎలక్షన్ ఇన్చార్జి సునీల్ దియోధర్

**ఖమ్మం**: తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రజలకు గజదొంగల మారాడని త్వరలో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రాబోతున్నది కేసీఆర్ను జైలుకు పంపడం ఖాయమని బిజెపి ఖమ్మం ఎలక్షన్ ఇంచార్జ్ సునీల్ డియోధర్ అన్నారు. శ్రీశ్రీ హోటల్లో గల్లా సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రాగానే ఏ ఒక్క గజదొంగను వదిలిపెట్టేది లేదని ప్రజలంతా కేసీఆర్ కు వ్యతిరేకంగా ఉన్నారని అయినా కేసీఆర్ మేకపోతు గంభీరం వహిస్తూ మళ్లీ తనే ముచ్చటగా మూడోసారి సీఎం అవుతారని పగటి కలలు కంటున్నాడని అది జరిగే పరిస్థితి తెలంగాణలో లేదని తన గుర్తు పెట్టుకోవాలని అన్నారు. ఇప్పటికే బిజెపి తెలంగాణ రాష్ట్రంలో అవినీతి అక్రమాలపై కెసిఆర్ కుటుంబ పాలనపై చిట్టా తయారు చేసిందని ఇక సిఐడి బృందం తనిఖీలు చేపట్టే తరుణం దగ్గర్లోనే ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ కు ఓటేస్తే కాంగ్రెస్కు వేసినట్టే అని రెండు పార్టీలు మ్యాచ్ ఫిక్సింగ్ తో అమలు కానీ మేనిఫెస్టో పథకాలతో ముందుకు వస్తున్నారని ప్రజలు గమనించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలోకాంగ్రెస్ టీఆర్ఎస్ హిందు వ్యతిరేక పార్టీలనీ,నరేంద్ర మోడీ దేశం మొత్తం అభివృద్ధి చేశాడనీ హిందూ ముస్లిం క్రిస్టియన్ అన్ని కులలను సమానంగా చూస్తున్నా మహోన్నత వ్యక్తి ప్రధాని నరేంద్ర మోడీ అని కొనియాడారు.ఖమ్మం జిల్లాలోని షెడ్యూల్ ట్రైబల్ , షెడ్యూల్ తెగలు బిఆర్ఎస్ పై కోపంగా ఉన్నారువారి కోపాన్ని ఓటు రూపంలో చూపిస్తారు. కల్వకుంట్ల చంద్రశేఖర్ స్టిక్కర్ బాబు అని సాయంత్రం పథకాలతో ప్రజలను మభ్యపెడుతూ మాయ చేస్తున్నాడని కేంద్ర పథకాలను ప్రజలకు తెలియకుండా కనీసం మోడీ పెట్టే పేద ప్రజల పథకాలను ప్రజలకు చేరవేయనేయకుండా బిజెపిని బదనం చేయడానికి పూనుకున్నాడు అన్నారు. రాష్ట్రంలో బిజెపిని ఆదరించాలని జరగబోయే ఎలక్షన్లలో అధికారంలోకి రాగానే కేసీఆర్ను జైలుకు పంపడం ఖాయమన్నారు బిజెపిని ఆశీర్వదించండి..మా పార్టీ ఎవ్వరితో పొత్తు పెట్టుకోదు.కవిత కేసు కూడా విచారణ జరుగుతుందికోర్టు తీర్పును బట్టి శిక్ష ఖచ్చితంగా పడుతుంది. ఎవరిని వదిలి పెట్టేది లేదని బిజెపి మీద రాళ్లు వేస్తే తిరిగి వాళ్ళ మీద నేను పడతాయని చేసేలా మోడీ చర్యలు ఉంటాయని గాటుగా స్పందించారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, కిసాన్ రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షుడు సన్నే ప్రతాప్,బిజెపి సీనియర్ నాయకులు గెంటెల విద్యాసాగర్,ఉప్పల శారద, దేవకి వాసుదేవరావు, రుద్ర ప్రదీప్, కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, నంబూరు రామలింగేశ్వరరావు, మహిళా జిల్లా అధ్యక్షురాలు దొడ్డ అరుణ, కొలిపాక శ్రీదేవి, నల మాసు సుగుణ, శ్యామ్ పాల్గొన్నారు.



# ఎం.వి.ఐ తిరుపతి విస్తృత స్థాయి తనిఖీలు

**బూర్గంపహాడ్, అక్టోబర్ 12 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామం లో భద్రాచలం ఎం.వి.ఐ ఆఫీసర్ తిరుపతి విస్తృత స్థాయిలో వాహనాలు తనిఖీలు నిర్వహించారు. సరైన పత్రాలు లేనటువంటి వాహనాలపై కేసులు నమోదు చేశారు.వాహనదారులు అన్ని పత్రాలు కలిగి ఉండాలని ,హెల్మెట్ ,సీటు బెల్ట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడప రాదని హెచ్చరికలు జారీ చేశారు.



# ఔదార్యము చాటుకున్న అంగనవాడి టీచర్ కృష్ణవేణి



**కల్లూరు అక్టోబర్12 (మనం న్యూస్):** మండలంలోని చంద్రుపట్ల సెక్టార్ పరిధిలోని అంగన్వాడి టీచర్ గా పనిచేస్తున్న కృష్ణవేణి తన అంగన్వాడి సెంటర్ లోని పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు ఇబ్బంది కలుగుతుందని గ్రహించి తన సొంత ఖర్చులతో 15 కుర్చీలు,10 పలకలను అందించడం జరిగింది. ముఖ్య అతిథులుగా సిడిపిఓ కృష్ణకుమారి, చంద్రుపట్ల సెక్టార్ సూపర్ వైజర్ సుజాత ను ఆహ్వానించి వారి చేతులు మీదుగా అంగన్వాడి సెంటర్ కు వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐసీడీస్ సిడిపిఓ కృష్ణకుమారి మాట్లాడుతూ అంగనవాడి టీచర్లందరూ కృష్ణవేణిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు ప్రభుత్వం ఎన్నో సేవలు అందిస్తుందని కనీసం మన వంతుగా మౌలిక వసతుల ఏర్పాట్లను మానవతా కోణంలో స్పందించి ఏర్పాటు చేసుకోవలసిన ఆవశ్యకత ఉందని సూచించారు. గ్రామాల్లో ఎవరైనా దాతలు ముందుకు వచ్చి అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి సహకరించినట్లయితే అంగనవాడీలను అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లడానికి అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ సి డి పి ఓ రత్తమ్మ, అంగనవాడి టీచర్లు జ్యోతి, యశోద , గర్భిణీలు, బాలింతలు, పిల్లలు,తల్లులు, పాల్గొన్నారు.

# పాఠశాలల్లో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**ఏన్కూరు, అక్టోబర్ 12(మనం న్యూస్):** మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో బతుకమ్మ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. దసరా సెలవులను పురస్కరించుకొని పాఠశాలల్లో ముందుగానే బతుకమ్మ వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు రంగురంగుల తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి, పాటలు పాడుతూ బతుకమ్మలు ఆడారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు బతుకమ్మల చుట్టూ తిరుగుతూ నృత్యాలు చేశారు. తిమ్మారావుపేట, టిఎల్ పేట, ఏన్కూరు, గార్లఒడ్డు, జన్నారం, నాచారం గ్రామాల్లో వేడుకలు జరిపారు.

# ఓటు నమోదు పై ప్రచారం



**కారేపల్లి, అక్టోబరు 12 (మనం న్యూస్):** రాబోయే ఎన్నికలలో ప్రతి ఒక్కరు తమ ఓటును వినియోగించుకోవాలని లక్ష్యంలో భాగంగా మండలంలో నోడల్ అధికారి ఎం చంద్రశేఖర్ నేతృత్వంలో విస్తృతంగా ఓటు నమోదుపై ప్రచారం చేస్తున్నారు. గురువారం కారేపల్లి లో పంచాయతీ సిబ్బంది కరపత్రాలు పంపిణీ చేశారు. ఇప్పటికే నమోదు చేసుకున్న ఓటరు తమ ఓటర్ ఐడిని, ఎన్నికల్లో ఓటు వేసే పోలింగ్ స్టేషను తెలుసుకునేందుకు అవసరమైన యాప్ అందరికీ అందుబాటులో ఉందన్నారు. ఫారం-6 ద్వారా కొత్త ఓటు నమోదు చేసుకోవచ్చని, పేరు, పుట్టిన తేదీ, ఇంటి నెంబరు, ఫోటో మొదలగు వాటిని ఫాట్చరుఘ-8 ద్వారా సరిచేసుకోవచ్చని వచ్చే సార్వత్రిక ఎన్నికలలో అందరూ ఓటేయలనే అంశాలతో కూడిన కరపత్రాలను విస్తృతంగా మండలంలో పంపిణీ చేస్తున్నారు.

# సీజ్ చేసిన నగదు ఇతర అంశాలపై నిర్దిష్ట సమయంలో నివేదికలదించాలి

**– జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల**

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 12 (మనంప్రతినిధి):** సీజ్ చేసిన నగదు తదితర అంశాలపై సమగ్ర నివేదికలు అందచేయాలని జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల నోడల్ అధికారులను ఆదేశించారు . గురువారం ఐడిఓసి కార్యాలయం నుండి పోలీస్ , ఆబ్కారి , ఎన్నికల ప్రవర్తనా నియమావళి పర్యవేక్షణ నోడల్ అధికారులతో టెలి కాన్ఫరెన్సు నిర్వహించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రోజు ఉదయం 9 గంటల వరకు నివేదికలు అందచేయాలని చెప్పారు . ఎన్నికల సంఘానికి ప్రతి రోజు సీజ్ చేయబడిన ప్రాపర్టీలపై నివేదికలు అందచేయాల్సి ఉన్నదని నివేదికలు పంపుటలో జాప్యం చేయొద్దని చెప్పారు . సీజ్ చేయబడిన ప్రాపర్టీలకు సంబంధించి జారీ చేసిన ప్రొఫార్మాలలో ఎలాంటి పొరపాట్లుకు తావు లేకుండా నివేదికలు అందచేయాలని చెప్పారు . నివేదికలు పంపుటలో రిటర్నింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలని చెప్పారు . సీజ్ చేయబడిన నగదు కోసం నోడల్ అధికారిని సంప్రదించాలని చెప్పారు . ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున సీజ్ చేయబడిన నగదు విడుదలకు డిఆర్డిఓ మధుసూదన్ రాజు , జిల్లా సహకార అధికారి యన్ వెంకటేశ్వర్లు , జిల్లా ట్రెజరీ అధికారి దుర్గాంబలతో ముగ్గురు అధికారులతో కమిటి ఏర్పాటు చేసినట్లు చెప్పారు . జిల్లాలో అధికారుల తనిఖీల్లో సీజ్ చేయబడిన నగదు కోసం జిల్లా వ్యయ పర్యవేక్షణ నోడల్ అధికారి యన్ వెంకటేశ్వర్లు , ఫోన్ 9100115679 తగు ఆధారాలతో సంప్రదించాలని చెప్పారు . ఐడిఓసి కార్యాలయంలోని జిల్లా సహకార అధికారి కార్యాలయం , ఎస్ 1 , 2 వ అంతస్థులో వ్యయ పర్యవేక్షణ నోడల్ అధికారి అందుబాటులో ఉంటారని చెప్పారు. ఈ టెలి కాన్ఫరెన్సులో రిటర్నింగ్ అధికారులు ఐటిడిఏ పిఓ ప్రతీక్ జైన్ , అదనపు కలెక్టర్ రాంబాబు , కొత్తగూడెం , భద్రాచలం ఆర్డీఓలు శిరీష , మంగిలాల్ , ప్రత్యేక



ఉప కలెక్టర్ కాశయ్య , డిఆర్డిఓ మధుసూదన్ రాజు , సహకార అధికారి యన్ వెంకటేశ్వర్లు , జిల్లా ట్రెజరీ అధికారి దుర్గాంబ , జడ్పి సిఈఓ విద్యాలత , డిఎస్పి మల్లయ్యస్వామి , మున్సిపల్ కమిషనర్లు , అన్ని మండలాల తహసిల్దార్లు , యంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు .

# ఉర్రూతలూగించిన డేర్ కాలేజీ ఫ్రెషర్స్ డే

**ఖమ్మం రూరల్, అక్టోబర్ 12(మనం న్యూస్):** స్థానిక సత్యనారాయణపురం కొత్తూరు ఖమ్మం నగర శివారులో గల దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (బీటెక్ మరియు పాలిటెక్నిక్ డిప్లమా) నూతన విద్యార్థిని విద్యార్థుల స్వాగత వేడుకలు కళాశాల ఆవరణ యందు ఘనంగా నిర్వహించారు.ఫ్రెషర్స్ డే సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు సంప్రదాయ, మోడర్న్ దుస్తుల్లో హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ ఫ్రెషర్స్ డే కార్యక్రమం అనేది సీనియర్ విద్యార్థులు ఎన్నో ఆశలతో, ఎన్నో లక్ష్యాలతో కొత్తగా వచ్చిన నూతన విద్యార్థిని విద్యార్థులకు ఒక పరిచయ వేదిక లాంటిదని, సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థిని విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని, వారి నుంచి మంచిని అనుసరించాలని, కొత్తగా వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. కష్టేఫలి అనగా కష్టపడిన ప్రతి విద్యార్థినీ విద్యార్థికి ఆశించిన ఫలితాలు వాటంతట అవే మన వద్దకి చేరుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన వాణి ఐటిఐ ప్రిన్సిపల్ కాజా సాజుద్దీన్ మాట్లాడుతూ శ్రీ దరిపల్లి అనంత రాములు గారు ఎన్నో విద్యా సంస్థలను నెలకొల్పి నేటికీ 43 సంవత్సరాలు పూర్తయింది, వారి ఆశీస్సుల వల్లే మనం ఈరోజు ఇక్కడ స్వాగత వేడుకలు చేసుకుంటున్నామంటే సార్ వారి సెలవేనని విద్యార్థిని విద్యార్థులకు తెలిపారు.కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రవిచంద్ర మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని విద్యార్థి విద్యతోపాటు అన్ని రంగాల్లో ముందుండాలని ప్రాక్టికల్స్ ని శ్రద్ధతో చేయగలిగినప్పుడే నిజమైన లక్ష్యాలను చేరుకోవచ్చునని సూచించారు. కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ మరియు ఎంబీఏ హెచ్ ఓ డి లాలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కష్టపడి ఇష్టంగా చదవాలని తద్వారా ఉన్నత శిఖరాలను అవరోధించాలని తెలిపారు.డిప్లమా కోఆర్డినేటర్ ప్రభాకర్ మాట్లాడుతూ కళాశాలలో అన్ని మౌలిక వసతులను అందిపుచ్చుకొని తద్వారా నూతన ఆవిష్కరణ చేయాలని సీనియర్, జూనియర్ విద్యార్థిని



విద్యార్థులకు అందరికీ సూచించారు. కళాశాల బీటెక్ కోఆర్డినేటర్ రమేష్ మాట్లాడుతూ ప్లేస్మెంట్ లక్ష్యంగా చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు క్యాంపస్ నందు క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ ద్వారా ఉపాధి అవకాశాన్ని మెరుగుపరుచుకోవచ్చునని నూతనంగా వచ్చిన విద్యార్థులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు పుల్లయ్య, ప్రభాకర్, సందీప్, ప్రవీణ్, వెంకట్, శేఖర్, ప్రసన్న మరియు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ నూతన స్వాగత వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# 60 కుటుంబాలు కాంగ్రెస్ లో చేరిక

... కాంగ్రెస్ గెలుపే ధ్యేయంగా శ్రమిస్తాం..రాళ్లగుంపు యువత
... నిరుగ్యోగ సమస్యతో రాష్ట్ర యువత అతలాకుతలం..
... జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య

**ఇల్లందు, అక్టోబర్ 12 (మనం న్యూస్):** ఇల్లందు మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కుంజా వసంతరావు ఆధ్వర్యంలో గురువారం మర్రిగూడెం గ్రామపంచాయతీ, రాళ్ళ గుంపు గ్రామానికి చెందిన 60 కుటుంబాలు, బయ్యారం మండల కేంద్రంలో గల గంగా యూత్ కమిటీ సభ్యులు 35 కుటుంబాల వారు ఇల్లందు పట్టణంలో గల జెడ్పీ చైర్మన్ క్యాంపు కార్యాలయం నందు మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ . కోరం కనకయ్య సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కోరం కనకయ్య ప్రసంగిస్తూ రోజు రోజుకూ కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని, దేశ భవిష్యత్ యువత చేతుల్లోనే ఉందని, తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం యువత జీవితాలతో చెలగాటవ ాడుతున్నారని, త్వరలోనే కల్వకుంట్ల కుటుంబాన్ని ఇంటిదారి రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయగానే ఇచ్చిన హామీలన్నీ తుచాతప్పకుండా అమలుచేసితీరుతామన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం కష్టపడే ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడే బాధ్యత స్వయంగా తానే తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పులి సైదులు, పట్టణ, మండల ప్రధాన కార్యదర్శులు ఆరేం కిరణ్, మహ్మద్ జాఫర్, సర్పంచులు పాయం స్వాతి, కల్తీ పద్మ, పాయం



లలిత, తాటి చుక్కమ్మ, ఎంపీటీసీలు మండల రాము, ఊనెం సురేందర్, పాయం కృష్ణప్రసాద్, నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, చిల్లా శ్రీనివాసరావు, తాటి బిక్షం, ముక్తి కృష్ణ, సువర్ణపాక సత్యనారాయణ, గుగ్లోత్ శారద, గుగ్లోత్ నాగార్జున, కుంజా వసంతరావు, ఆముదాల ప్రసాద్, రావూరి సతీష్, ప్రసన్న కుమార్ యాదవ్, పాయం ఆంజనేయులు, సప్పిడి ప్రవీణ్, ఉల్లింగ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన కొబ్బరి రైతు ఉత్పత్తిదారులు



**దమ్మపేట, అక్టోబర్ 12(మనం న్యూస్):** అశ్వరావుపేట నియోజకవర్గ కొబ్బరి రైతులకు బిందు సేద్యం పరికరాలు ఇవ్వాలని, అంతర పంటలకు ప్రభుత్వ పథకాలు వర్తింపచెయ్యాలని కొబ్బరి రైతు ఉత్పత్తి దారుల సంఘం ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ ప్రియాంక అల ని కలిసి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ లో కొబ్బరి బోర్డు ప్రాంతీయ శాఖ అశ్వారావుపేట, దమ్మపేట కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరారు. రైతులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన పథకాలు అమలు చేయాలని కోరారు. కలెక్టర్ ని కలిసిన వారిలో జిల్లా రైతుబందు అధ్యక్షులు రావు జోగేశ్వరరావు, కొబ్బరి రైతు ఉత్పత్తి దారుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఆలపాటి రామ్మోహనరావు, కొక్కెరపాటి పుల్లయ్య, ఆయిల్ పామ్ రైతు అశ్వారావుపేట జోనల్ కమిటి అధ్యక్షులు తుంబూరి మహేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

### జెడ్పీటిసి సున్నం నాగమణి



**దమ్మపేట, అక్టోబర్ 12(మనం న్యూస్):** అశ్వరావుపేట నియోజకవర్గం ముక మామిడి గ్రామంలో అనం తుల సత్యనారాయణ ఇంటిదగ్గర ములకలపల్లి జెడ్పీటిసి సున్నం నాగమణి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. బూత్ లెవల్లో అభయ హస్తం 6 గ్యారెంటీ కాంగ్రెస్ కార్డులు వివరించారు. బూత్ స్థాయిలో ప్రతి ఒక్కరిని కలిసి మాట్లాడి 6 గ్యారెంటీ కార్డుల గురించి వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ములకలపల్లి మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్, భూక్య వెంకటేష్, సవలం రాజు, వాంకుడోత్ శంకర్, ఎస్.కె హుస్సేన్, అనంతల నాగరత్నం, కటికనేని ఆదిత్య యూత్ కాంగ్రెస్, ఊకే అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గూటికి క్యూ కడుతున్న అధికార పార్టీ నాయకులు....?



**భద్రాచలం, అక్టోబర్ 12 (మనం న్యూస్):** భద్రాచలం నియోజకవర్గం వ్యాప్తంగా రానున్న మూడు, నాలుగు రోజుల్లో అధికార పార్టీకి చెందిన మండల స్థాయి నాయకులు కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. అధికార పార్టీ అధిష్టానం నిర్ణయాలను వ్యతిరేకిస్తూ వారు పార్టీ వీడుతున్నట్లు అంతర్గతంగా చర్చించుకున్నట్లు తెలిసింది. ఇప్పటికే మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ త్వరలోనే కాంగ్రెస్ పార్టీ తీర్థం తీసుకుంటారని డివిజన్ వ్యాప్తంగా చర్చ జరుగుతోంది. గురువారం కూడా మరికొందరు కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లాలని మండల స్థాయి నాయకులు భావిస్తున్నట్లు తెలిసింది. అన్ని కుదిరితే నాలుగైదు రోజుల్లోనే ముహూర్తం ఖరారు అవుతుంది. భద్రాచలం బిఆర్ఎస్ పార్టీలో అంతర్గత విభేదాలు ఉన్నప్పటికీ ,అందరూ కలిసిమెలిసి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు విజయానికి కృషి చేస్తారని అందరూ భావిస్తున్న తరుణంలో కొందరు పార్టీ వీడే ఆలోచనలో ఉండటంతో కార్యకర్తలు పునరాలోచనలో పడ్డారు.

# సింగరేణి బాధితులను ఆదుకోవడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలం

## కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు
## 'ఇంటింటికి కాంగ్రెస్ – గడపగడపకు కాంగ్రెస్' ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు

**సత్తుపల్లి టౌన్, అక్టోబర్ 12( మనం న్యూస్ )** పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొర్రపాటి సాల్మన్ రాజు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శివా వేణు అధ్యక్షతన సత్తుపల్లి పట్టణంలోని ఎన్టీఆర్ నగర్, కాకర్లపల్లి, రుద్రాక్షపల్లి గ్రామాల్లో ఇంటింటికి కాంగ్రెస్, గడపగడపకూ కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బూత్ నెంబర్ 177, 178, 179, 180, 181, 182, 196, 197, 198 లలో గురువారం కాంగ్రెస్ నాయకులు ప్రజలతో మమేకమై గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 హామీల గ్యారెంటీ కార్డులను ప్రతి ఇంటికి అందజేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాల పాలనలో చేసిన అభివృద్ధి శూన్యమని, సింగరేణి బాంబ్ బ్లాస్ట్ వలన ఎన్టీఆర్ నగర్ నందు ఎన్నో ఇండ్లు దెబ్బతిని కూలిపోయే పరిస్థితి నెలకొందని బీఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఒక్కరినీ ఆదుకోలేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అభయ హస్తం 6 హామీల గ్యారంటీలను అమలుచేసి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ గృహ పథకం క్రింద ఇండ్లు కట్టిస్తామని, సొంత స్థలంలో ఇండ్లు కట్టుకొనే వారికి 5లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామని తెల్పుతూ వచ్చే ఎన్నికలలో తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోళ్ళ అప్పారావు, నియోజకవర్గ ఎస్టి సెల్ అధ్యక్షులు హలావత్ వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ కాలం కృష్ణ, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కనపర్తి కుమారి, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొంతు సరోజిని, మైనార్టీ సెల్ అధ్యక్షులు మున్వర్ హుస్సేన్, ఎంపిటిసి హలావత్ నాగజ్యోతి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట రాజేష్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు జొన్నలగడ్డ శ్రీను, రాయల కోటేశ్వరరావు, ఒగ్గు భూపతి రెడ్డి, నంద్యాల వెంకటరెడ్డి, పొదిలి శ్రీనివాస్, రంగు ఆదిశేషగిరిరావు, యర్రగొర్ల నాగేశ్వరరావు, సర్వేశ్వరరావు, మధు, ఎస్ కె నజీర్, నాగుల్ మీరా, సర్దార్, టీవీ వెంకటేశ్వరరావు, బీరా అబ్బులు, బాల చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన విద్యుత్తు అందించాలి

## సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి డిమాండ్

**నేలకొండపల్లిరూరల్, అక్టోబర్ 12(మనం న్యూస్):** వ్యవసాయానికి 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ ను అందించి ఎండిపోతున్న పంటలను కాపాడాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సాయంత్రం మండలంలోని మంగ్రాజుపల్లి గ్రామంలో సీనియర్ నాయకులు బలుసు హనుమంతరావు అధ్యక్షతన పార్టీ బోదులబండ జోన్ కమిటీ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు తమ వ్యవసాయ పంటలను విద్యుత్ మోటార్ల ఆధారంగానే సాగు చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తాను ఇచ్చిన 24 గంటల నిరంతరాయ విద్యుత్తు సరఫరా వాగ్దానానికి భిన్నంగా కేవలం రోజుకు నాలుగు లేదా 5 గంటల పాటు మాత్రమే విద్యుత్ సరఫరా చేస్తుండడంతో రైతులు సాగు చేసిన వరి, చెరకు, ఇతర వాణిజ్య పంటలు నీళ్లు లేక నిలువునా ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 5 గంటల విద్యుత్తును సైతం నిరంతరాయంగా ఇవ్వకుండా రాత్రి, పగలు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియకపోవ డంతో రైతులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారన్నారు. ఆ నాలుగు గంటల కరెంటు కోసం రైతులు రాత్రి పగలు పడిగాపులు కాస్తున్నారున్నారు. అధికారులు ఇచ్చే కొద్దిపాటి గంటల కరెంటు సరఫరా సమయంలో రైతులంతా ఒకేసారి మోటార్లు ఆన్ చేయడంతో లోవోల్టేజ్ సమస్య ఏర్పడి వేల రూపాయల విలువైన విద్యుత్ మోటార్లు కాలిపోతున్నాయన్నారు. విద్యుత్ సరఫరా విషయమై సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోకపోవడంతో ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని దౌర్భాగ్య స్థితి నెలకొందని రైతులు వాపోతున్నారన్నారు. 24 గంటల నాణ్యమైన కరెంటు ఇవ్వటంలో ప్రభుత్వం, అధికారులు తీవ్ర వైఫల్యం చెందారని విమర్శించారు. కనీసం రోజుకు 12 గంటల విద్యుత్తునైన నిరంతరాయంగా అందించి ఎండిపోతున్న పంటలను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల రానున్న ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వానికి రైతులు తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ సమావేశంలో జోన్ కన్వీనర్ కట్టెకోల వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు పెద్దిరాజు నరసయ్య, గ్రామ శాఖ కార్యదర్శులు పచ్చిపాల వెంకటేశ్వర్లు, చింతల పాటి భాస్కర్, కొలికపొంగు వెంకట నరసయ్య, వెంకన్న, జి మధు తదితరులు పాల్గొన్నారు.



# భారతి మృతికి సంతాపం – ఘన నివాళి

## ..కుటుంబ సభ్యులకు పరామర్శ

**ఖమ్మం, అక్టోబర్ 12(మనం న్యూస్):** బోనకల్ మండలం చిరునోముల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి మోదుగుల నాగేశ్వరరావు తల్లి భారతి ఇటీవల మృతి చెందగా గురువారం దశ దిన కర్మ కార్యక్రమం జరిగింది. మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, ఖమ్మం ఎంపీ క్యాంప్ కార్యాలయం ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ, జిల్లా టెలికాం సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్ , నాయకులు తన్నీరు రవి, నామ సేవా సమితి నుంచి చీకటి రాంబాబు తదితరులు పాల్గొని, భారతి చిత్ర పటానికి పూల మాల వేసి, శ్రద్ధాంజలి ఘటించి, సంతాపం తెలిపి , ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భారతి కుటుంబ సభ్యులు మోదుగుల నాగేశ్వరరావు , మోదుగుల కొండలరావును పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ధైర్యంగా ఉండాలని ఓదార్చి, భరోసా కల్పించారు.ఆమె ఆత్మకు శాంతి కలగాలని దైవాన్ని ప్రార్థించారు.



## సీఎం కెసిఆర్ సభా ప్రాంగణం స్థల పరిశీలన



**కూసుమంచి, అక్టోబర్ 12(మనం న్యూస్) :** ఈ నెల 27న ముఖ్యమంత్రి కెసిఆర్ భారీ బహిరంగ సభను పాలేరులో జరుగనున్న నేపథ్యంలో జీళ్ళచెరువు గ్రామంలో ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ నాయకులు సభాస్థలిని పరిశీలించారు. ఈ సందర్భంగా సభా ప్రాంగణాన్ని కందాల ఉపేందర్ రెడ్డి పిఏ , ఓ ,శ్రీనివాసరెడ్డి, డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, మండల అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య, ఆసిఫ్ పాషా , సీఐ జితేందర్ రెడ్డి , ఎస్ఐ రమేష్, జలచెరువు ఎంపీటీసీ అంబాల శ్రీనివాస్, సర్పంచ్ కొండా సత్యం ,పార్టీ నాయకులు మల్లేడు వెంకటేశ్వరరావు, చాట్ల పరశురాం, రామ సహాయం బాలకృష్ణారెడ్డి, కొక్కిరేణి సీతారాములు, కొక్కిరేణి వీరస్వామి, జర్పుల బాలాజీ నాయక్ ,కాసాని సైదులు, బానోతు నాగేశ్వరరావు ,సోషల్ మీడియా అధ్యక్షుడు వడితే బాలకృష్ణ, మోరే ప్రశాంత్, జంగం రాములు , కూసుమంచి మండలం:మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు వేముల వీరయ్య,ఆసిఫ్ పాషా,నేలకొండపల్లి మండల పార్టీ అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య,రూరల్ మండలం బెల్లం వేణుగోపాల్, డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్,ఎంపీపీలు బానోత్ శ్రీనివాస నాయక్, బోడ మంగిలాల్ ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు ఓబిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి జిల్లా నాయకులు మాలేడి వెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు చాట్ల పరశురాం, మీడియా అధ్యక్షులు వడ్యా బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీచైతన్య టెక్నో స్కూల్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**ఖమ్మం, అక్టోబర్ 12(మనం న్యూస్):** ఖమ్మం నగరం మామిళ్ళగూడెం శ్రీ చైతన్య టెక్నో స్కూల్ బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పిల్లలందరూ సాంప్రదాయ దుస్తులను ధరించి చక్కగా పూల తోటి బతుకమ్మను పేర్చి అమ్మవారికి పూజ చేసి బతుకమ్మల చుట్టూ తిరుగుతూ కోలాటం వేస్తూ ఆనందంతో బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణ పండుగైన బతుకమ్మ పండుగ విశిష్టతను ఉపాధ్యాయులు చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లంపేట శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య, డీజీఎం చేతన్,అకాడమీ కోఆర్డినేటర్ కృష్ణారావు, ప్రిన్సిపాల్ నీరజ, డీన్ రాము, ప్రైమరీ కోఆర్డినేటర్ పార్వతీ, పిపిటి కోఆర్డినేటర్ గౌతమి, ప్రైమరీ ఇన్చార్జి సుకన్య, పిపిటి ఇంచార్జి గీత మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న మద్ది శ్రీనివాసరెడ్డి



**కూసుమంచి రూరల్, అక్టోబర్ 12(మనం న్యూస్):** మండలంలోని జీళ్లచెరువుకు చెందిన పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ప్రభాకర్ గౌడ్, ప్రియాంక దంపతుల కుమారుని మొదటి పుట్టినరోజు వేడుకలకు టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ మద్ది శ్రీనివాసరెడ్డి గురువారం హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.

# ఎన్నికల అంశాలపై నోడల్ అధికారులు అవగాహన ఉండాలి

## కలెక్టర్ విపి గౌతమ్



**ఖమ్మం, అక్టోబర్ 12:** శాసనసభ సాధారణ ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించిన అంశాలపై ఆయా నోడల్ అధికారులు పూర్తి అవగాహన కలిగివుండాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నోడల్ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల విధులు ఎంతో కీలకమైనవని, ఎక్కడా ఏ చిన్న పొరపాటు జరగకుండా అన్ని జాగ్రత్తలతో సమర్థవంతంగా నిర్వర్తించాలని అన్నారు. ఎన్నికల సంబంధ పనులు ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాల మేరకు టైం బాండ్ ప్రకారం పూర్తి చేయాలన్నారు. అన్ని సెషన్లకు సంబంధించి శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పోలింగ్ రోజు, ఇవిఎం ల నిర్వహణ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు పకడ్బందీగా చేయాలన్నారు. ఎన్నికల సామాగ్రి ముందస్తుగా సమకూర్చుకోవాలన్నారు. ఎన్నికల సిబ్బందిని గుర్తించి, శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఎన్నికల ప్రక్రియలో అధికారులు, ఇవిఎం, తనిఖీ బృందాల కొరకు వాహనాల ఏర్పాట్లు చేయాలన్నారు. ఫిర్యాదుల విభాగం క్రియాశీలకంగా పనిచేయాలన్నారు. సి విజిల్ యాప్ పై విస్తృత ప్రచారం చేయాలన్నారు. మోడల్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌళిక సదుపాయాల కల్పన చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలుగా ఏర్పాటయి, ఉపయోగంలో లేని 16 పాఠశాలల జాబితా తీసుకొని, సౌకర్యాల కల్పన విషయంలో చర్యలు చేపట్టాలన్నారు. ఓటర్ స్లిప్పుల పంపిణీ నవంబర్ 15 న ప్రారంభించి, 23 లోగా పూర్తి చేయాలన్నారు. ఎపిక్ కార్డుల ముద్రణ త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. 80 సంవత్సరాల వయస్సు దాటిన సీనియర్ సిటీజేన్స్ ఓటర్ల ఓటింగ్ విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇంజనీరింగ్ విభాగాలు పురోగతిలో ఉన్న పనుల జాబితా సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ అంటే అంత చిన్న చూపా

తాత మధు నోరు అదుపులో పెట్టుకో

ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు

జిల్లాలో ఉన్న అధికారులను వెంటనే బదిలీ చేయాలి

లేదంటే కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తాం

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్




**ఖమ్మం, అక్టోబర్ 12(మనం బ్యూరో):** ఖమ్మంలో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఏమ్మెల్సీ తాత మధు గాంధీని అవమానిస్తూ మాట్లాడడం సిగ్గుచేటని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ విమర్శించారు. పార్టీలో గాంధీ సిస్టం లేదు జెండాలు మోసనోడికి ప్రభుత్వ పథకాలు అని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ అధికారులు టిఆర్ఎస్ పక్షాన ఉన్నారని తాతా మధు మాటల్లో స్పష్టమవుతుందని తెలిపారు. సాధారణంగా ఎన్నికలకు ముందు అధికారులను బదిలీలు చేయాల్సి ఉందని కానీ ఎలక్షన్ నోటిఫికేషన్ రెండు నెలలకు ముందే కొంతమంది అధికారులను ప్రభుత్వం ప్రమోషన్ల పేరుతో తమ ఆధీనంలో ఉంచుకుందని ఎలక్షన్ సమయంలో బీఆర్ఎస్ కు అనుకూలంగా పనిచేసేందుకు అవకాశం ఉందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అడ్డదారిలో అధికారంలోకి రావాలని చూస్తుందని సాక్షాత్తు జిల్లా అధ్యక్షుడే మాటల్లోనే తేటతెల్లం అవుతుందని తెలిపారు. ఎలక్షన్ కమిషన్ దీన్ని సీరియస్ గా పరిగణించి వెంటనే జిల్లాలో ఉన్న ప్రభుత్వ అధికారులను మార్పులు చేర్పులు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ.. ఎలక్షన్ కమీషన్ పై తమకి ఎంతో నమ్మకం ఉందని ఎన్నికలు సజావుగా జరగడానికి కాంగ్రెస్ పార్టీ తరపున పూర్తిగా సహకరిస్తామని అన్నారు. జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ కి అనుకూలంగా పని చేసే అధికారులు చాలా మంది ఉన్నారని ఎన్నికల కమిషన్ వెంటనే వారిని బదిలీ చేసి వారి స్థానంలో కొత్త వారిని నియమించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఆయా హోదాలో ఉన్న అధికారులు అంతా పువ్వాడ అజయ్ ఏరీ కోరీ తెచ్చుకున్న అధికారులే అని వారందరినీ బదిలీ చేయాలని కోరారు. ఈ విషయంపై కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో ఎక్కడ అవినీతి జరిగిన ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేయాలని చూసించారు.

# పలకరింపులు, పరామర్శల్లో కాంగ్రెస్ నాయకులు

**కారేపల్లి రూరల్, అక్టోబరు 12 (మనం న్యూస్);**



మండల నాయకులు గురువారం మండలంలో పర్యటించారు. మండల పరిధిలోని గేటు రేలకాయలపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ధారావత్ దేవిలాల్, బిచ్చు తల్లి ధారావత్ గోమిలి అనారోగ్య కారణంతో మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి గోమిలి చిత్రపటానికి పూలవూలలు వేసి నివాళులర్పించారు. జైత్రం తండా గ్రామానికి చెందిన కేళుత్ రావుజి మరణించిన విషయం తెలుసుకొని రావుజి దశదినకర్మలో కర్మలో పాల్గొని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మహిళా ఉపాధ్యక్షులు పగడాల మంజుల, నాయకులు ధారావత్ భధ్రు నాయక్, తారాచంద్, సూర్య, బద్య, నాగులు, మంగిలాల్, నరేష్, గుగులోతు, రమేష్, బన్సీ, అజ్మీరా శంకర్, కోటేష్, పవన్ కళ్యాణ్, రవితేజ, దేవా తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూడండి సండ్ర ని ఆశీర్వదించండి



**సత్తుపల్లి టౌన్, అక్టోబర్ 12( మనం న్యూస్) :** సండ్ర వెంకట వీరయ్య గెలుపును కాంక్షిస్తూ సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 3.వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గడప గడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా జరిగిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కి మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్ టీ యూసీలో 40మంది చేరిక



**కొణిజర్ల, అక్టోబర్ 12(మనం న్యూస్):** మండలంలోని తుమ్మలపల్లి గ్రామానికి చెందిన 40 మంది ఆటో డ్రైవర్లు గురువారం ఐఎన్ టీ యూసీ ఆటో యూనియన్ లో చేరారు. ఖమ్మంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో వీరికి సంఘం జెండాలను కప్పి కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కిమ్స్ హాస్పిటల్ తరఫున 50 శాతం రాయితీతో కూడిన హెల్త్ కార్డులను, ఖాకీ చొక్కాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ కమిటీ మాజీ చైర్మన్ బొర్రా రాజశేఖర్, ఐఎన్ టీ యూసీ నగర అధ్యక్షులు నరాల నరేష్, నాయకులు బండారు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఐ.టి.ఐ.అప్రెంటిస్ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్ల అందజేత



**ఇల్లందు, అక్టోబర్ 12 (మనం న్యూస్):** ఇల్లందు సింగరేణి ఏరియా ప్రభావిత ప్రాంతాల సమీప గ్రామాల నిరుద్యోగ యువతకు ఐ.టి.ఐ.లలో ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, వెల్డర్, డిజిల్ మెకానిక్ పూర్తి చేసిన వారికీ సింగరేణి సంస్థ ఒక సంవత్సరం పాటు అప్రెంటిస్ శిక్షణ ఇచ్చింది శిక్షణ పూర్తి ఐనతరువత వ్రాత పరీక్షా నిర్వహించిది ఉత్తీర్ణులు ఐన వారికీ ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందచేయడం జరిగినది.ఈ సందర్భంగా జి.యం మాట్లాడుతూ సింగరేణి లో అప్రెంటిస్ పూర్తి చేసినందుకు అందరికి శుభాకాంక్షలు తెలియ జేసారు. అలాగే శిక్షణ పూర్తీ ఐన వారు అందరు వివిధ కంపనీలలో మంచి అవకాశాలు వున్నాయని వాటిని మంచిగా సద్వినియోగం పరుచుకోవాలని అలాగే సింగరేణి సంస్థ పేరు నిలబెట్టాలని కోరినారు. ఈకార్యక్రమంలోఎస్.ఓ.టు.జి.యం మల్లారపు మల్లయ్య, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ పంజాల శ్రీనివాస్, ఏరియా ఇంజనీర్ నరసింహారాజు, డీజీఎం వర్క్ షాప్ విజయ శేఖర్ బాబు, ఎం.వి.టి.సి మేనేజర్ మహేష్,ఐ.టి.మేనేజర్ సుధాకర్ ఉద్యోగులు పాల్గొనారు.

8 మనం
Follow : @Manamnews
శుక్రవారం | ఖమ్మం
13 | 10 | 2023
www.manamnews.com
epaper.manamnews.com
ఖమ్మం

# సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలుః ఎస్ఐ

**భద్రాచలం, అక్టోబర్ 12 (మనం న్యూస్)ః** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ఎవరైనా సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే వారిపై చట్టప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని భద్రాచలం టౌన్ సిఐ నాగరాజు రెడ్డి హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల్లో అసభ్యకరమైన చిత్రాలు, వీడియోలను పోస్ట్ చేయవద్దని, వ్యక్తిగత దూషణకు దిగడం, వార్నింగ్ ఇవ్వడం,అంతర్గత వివరాలు గురించి అనవసర పోస్టులు,కామెంట్స్,సోషల్ మీడియాలో



పెట్టవద్దని సూచించారు.సోషల్ మీడియా లో తప్పుడు, రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వారిని పోలీసులు నిరంతరం గమనిస్తూనే ఉంటారని,అలాంటి వారిపై చట్టప్రకారం కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వాట్స్ అప్ గ్రూప్స్ మెయింటైన్ చేస్తున్న అడ్మిన్ లే బాధ్యత వహించాలని, సమాజంలోని వ్యక్తులపై, సంస్థలపై గాని తప్పుడు,రెచ్చగొట్టే ఆరోపణలు చేసిన,అలాగే శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా వాట్సాప్,ఫేస్ బుక్, ట్విట్టర్, ఇన్స్టా గ్రాం, టెలిగ్రామ్, యూట్యూబ్ లాంటి సామాజిక మాద్యమాలను వేదికగా చేసుకుని తప్పుడు, విద్వేషకర పోస్టులు చేస్తే, తగిన చర్యలు తప్పవన్నారు. సామాజిక మాధ్యమాల్లో పోస్టులు చేసేటప్పుడు జాగ్రత్తగా అప్రమత్తతో వ్యవహరించాలని, లేదంటే కఠిన చర్యలు తప్పవని, ముఖ్యంగా యువత, వారి భవిష్యత్తును అనవసర పోస్ట్ ల ద్వారా బంగారు జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు.

# ఎన్నికల నియమావళి పాటించాలి...

## సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు ః ఎస్ఐ

**కరకగూడెం, అక్టోబర్ 12 (మనం న్యూస్)ః** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ఎవరైనా సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే వారిపై చట్టప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని కరకగూడెం ఎస్సై రాజా రామ్ హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల్లో అసభ్యకరమైన చిత్రాలు, వీడియోలను పోస్ట్ చేయవద్దని, వ్యక్తిగత దూషణకు దిగడం, వార్నింగ్ ఇవ్వడం,అంతర్గత వివరాలు గురించి అనవసర పోస్టులు,కామెంట్స్,సోషల్ మీడియాలో పెట్టవద్దని సూచించారు.సోషల్ మీడియా లో



తప్పుడు, రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వారిని పోలీసులు నిరంతరం గమనిస్తూనే ఉంటారని,అలాంటి వారిపై చట్టప్రకారం కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వాట్స్ అప్ గ్రూప్స్ మెయింటైన్ చేస్తున్న అడ్మిన్ లే బాధ్యత వహించాలని, సమాజంలోని వ్యక్తులపై, సంస్థలపై గాని తప్పుడు,రెచ్చగొట్టే ఆరోపణలు చేసిన,అలాగే శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా వాట్సాప్,ఫేస్ బుక్, ట్విట్టర్, ఇన్స్టా గ్రాం, టెలిగ్రామ్, యూట్యూబ్ లాంటి సామాజిక మాద్యమాలను వేదికగా చేసుకుని తప్పుడు, విద్వేషకర పోస్టులు చేస్తే, తగిన చర్యలు తప్పవన్నారు. సామాజిక మాధ్యమాల్లో పోస్టులు చేసేటప్పుడు జాగ్రత్తగా అప్రమత్తతో వ్యవహరించాలని, లేదంటే కఠిన చర్యలు తప్పవని, ముఖ్యంగా యువత, వారి భవిష్యత్తును అనవసర పోస్ట్ ల ద్వారా బంగారు జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు.

# సెయింట్ ఫ్రాన్సిస్ హైస్కూల్లో బతుకమ్మ సంబరాలు

**నేలకొండపల్లి, అక్టోబర్ 12 (మనం న్యూస్)ః** నేలకొండపల్లి మండల పరిధిలోని కొత్త కొత్తూరు సెయింట్ ఫ్రాన్సిస్ హై స్కూల్ నందు నిర్వహించిన బతుకమ్మ సంబరాలను విద్యార్థులు ఉత్సాహంగా జరుపుకున్నారు. బతుకమ్మలను పేర్చి పాటల పాడుతూ నృత్యాలు చేస్తూ సెయింట్ ఫ్రాన్సిస్ ప్రాంగణం అంతా ఆటపాటలతో సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ మిక్కిలి చినబాబు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ ప్రాధాన్యతను పిల్లలకు వివరించారు. తోటి బ్రదర్స్ తాకస్, మరియకుమార్ ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# పకడ్బందిగా కానిస్టేబుల్ అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన: సీపీ

**ఖమ్మం, అక్టోబర్ 12(మనం బ్యూరో)ః** కానిస్టేబుల్ ఉద్యోగాల రాత పరీక్షలో అర్హులైన అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన కార్యక్రమం ఖమ్మం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో పకడ్బందిగా నిర్వహిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ తెలిపారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ నియామక మండలి కానిస్టేబుళ్ల అభ్యర్థుల తుది జాబితాను విడుదల చేసిన నేపథ్యంలో రెండు రోజులు(అక్టోబర్ 12, 13 తేదీల్లో) ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు హెడ్ క్వార్టర్స్ లో జరిగే ఈ ప్రక్రియను పోలీస్ కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అభ్యర్థులు పోలీసు రిక్రూట్మెంట్ బోర్డు సూచించిన విధంగా తమ సర్టిఫికెట్లను తీసుకొని రావాలని సూచించారు. 12వ తేదీన సివిల్, ఏఆర్, కానిస్టేబుల్ అభ్యర్థులు 191 మందికి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ ఉంటుందన్నారు. అదేవిధంగా 13 వ తేదీన టీఎస్ఎస్పీ, ఫైర్ సర్వీస్, ఎక్సైజ్, ఐటీసీ, ట్రాన్స్పోర్టు, వార్డర్, తదితర విభాగాలలో



ఎంపికైన 265 మంది అభ్యర్థుల సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ ఉంటుందన్నారు. మొత్తం 456 మంది అభ్యర్థులకు సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ వుంటుందని తెలిపారు. అభ్యర్థులంతా సకాలంలో హాజరుకావాలని సూచించారు. కార్యక్రమంలో సిసిఆర్బి ఏసిబి ప్రసన్న కుమార్, ఏఓ అక్తరూనీసాబేగం, సెక్షన్ సూపరింటెండెంట్ జానకీరాం పాల్గొన్నారు.

# మధిర బిఆర్ఎస్ బూత్ జోనల్ లెవెల్ సభ్యుల సమావేశం

## బీఆర్ఎస్ పార్టీలో పలువురు చేరికలు

**మధిర, అక్టోబర్ 12 ( మనం న్యూస్):** బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందాయని జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ మధిర అసెంబ్లీ అభ్యర్థి లింగాల కమల్ రాజు , రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం నియోజకవర్గ కేంద్రం మధిర పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన బూత్ జోనల్ లెవెల్ సభ్యుల సమావేశంలో 50 కుటుంబాలు పార్టీలో చేరిక సందర్భంగా వారు పాల్గొన్న వారు మాట్లాడుతూ 50 రోజుల్లో మధిర అసెంబ్లీ పైన ప్రజలందరి సహకారంతో గులాబీ జెండా ఎగరవేస్తామని స్పష్టం చేశారు. కెసిఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే ఎన్నికల్లో కారు ను హై స్పీడ్ లో నడిపిస్తాయని తెలిపారు. రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే అని మధిర అసెంబ్లీ నుండి కూడా అధికార పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రజలు



ఎదురుచూస్తున్నట్లు వారు పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మధిర ప్రజల ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిచిన భట్టి విక్రమార్క ఇక్కడ ప్రజలను గాలికి వదిలేస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం హక్కున చేర్చుకొని అండగా నిలిచిందన్నారు..ఈ సమావేశంలో ఐదు మండలాల నుండి మరియు మధిర మున్సిపాలిటీ నుండి పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, జోనల్ లెవల్ సభ్యులు పాల్గొన్నారు.

# రెజొనెన్స్ శ్రీనగర్లో ''అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు''

## వేడుకను ప్రారంభించిన ఖమ్మం కార్పొరేషన్ మేయర్ నీరజ

**ఖమ్మం, అక్టోబర్ 12(మనం న్యూస్)ః** స్థానిక శ్రీనగర్ కాలనీలోని రెజొనెన్స్ స్కూల్లో బతుకమ్మ వేడుకలను తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా సంబరాలు అంబరాన్నంటేలా అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఖమ్మం కార్పొరేషన్ మేయర్ పూనుకొల్లు నీరజ ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భారతదేశంలో ఎక్కడా జరగని అద్భుతమైన పూల పండగ బతుకమ్మ పండగ అని, తెలంగాణ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. అందరికి బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కొండా శ్రీధర్రావు మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి సూచికగా విజయదశమిని జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. బతుకమ్మలతో వచ్చి అలరించిన విద్యార్థినులను, ఉపాధ్యాయినిలను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్




డైరక్టర్ కొండా కృష్ణవేణి అందరికీ బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ యం.ప్రసన్నరావు , ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐదు రోజుల ఉచిత వైద్య శిబిరం ప్రారంభం

## ప్రారంభించిన పల్లా కిరణ్ కుమార్

**ఖమ్మం, అక్టోబర్ 12(మనం న్యూస్)ః** పేదల పక్షపాతి పీడిత ప్రజల నాయకులు స్వర్గీయ పల్లా జాన్ రాములు 85వ జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని శాంతినగర్ మిషన్ హాస్పిటల్ ప్రాంగణములో ఐదు రోజుల ఉచిత వైద్య శిబిరాన్ని బుధవారం ప్రారంభించారు. మొదటిరోజు కార్యక్రమాన్ని పల్లా కిరణ్ కుమార్ ప్రారంభించారు . అనంతరం పల్లా జాన్ రాములు చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో పెద్దలకు ప్రముఖ వైద్యులచే జ్వరము, దగ్గు, జలుబు, బి.పి, షుగర్ ముఖ్యంగా



'చిన్న పిల్లలకు' సంబంధించిన ఆరోగ్య సమస్యలను నిపుణులైన వైద్యులచే వైద్యం చేయించి సంబంధించిన మందులను ఉచితంగా అందజేశారు. సుమారుగా పెద్దలు , చిన్నలు 300 మందిపాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రఘు , చందన , సాయి సంపత్ కృష్ణ , మిషన్ హాస్పిటల్ మేనేజర్ కృష్ణకుమారి, చిలకబత్తిని కనకయ్య, స్పందన, లక్ష్మి, సుజాత, అబ్రహం, సత్యనారాయణ, గిరి, జగన్, సురేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు .

# ఎలక్షన్స్ అప్ డేట్స్ మీడియాకు వేగంగా అందాలి

**– జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల : ఐడిఓసి లో మీడియా మీడియా ప్రారంభం**

**– అన్ని ప్రకటనలకు అనుమతులు తప్పనిసరి**



**భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 12 (మనంప్రతినిధి) :** శాసనసభ ఎన్నికలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ఎప్పటికపుడు మీడియా కేంద్రం ద్వారా ప్రింటు , ఎలక్ట్రానిక్ మీడియా ప్రచార మాధ్యమాలకు అందచేయాలని జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు . గురువారం ఐడిఓసి కార్యాలయంలోని జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ , మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల సంఘం శాసనసభ ఎన్నికలు నిర్వహణకు షెడ్యూలు విడుదల చేసిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిలో అమలులో ఉన్నట్లు చెప్పారు. ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థుల ప్రచారానికి సంబంధించిన కరపత్రాలు , గోడపత్రికలు, వాణిష్య ప్రకటనలు , సిటి కేబుల్లో ప్రకటనలు, సోషల్ మీడియా ప్రకటనలు ఇతరత్రా ప్రకటనలకు తప్పని సరిగా మీడియా సెంటర్ ద్వారా ప్రీ సర్టిఫికేషన్ తీసుకోవాలని చెప్పారు . మెటీరియల్ ముద్రణలో ప్రచురణకర్త పేరు , సెల్ నెంబరు , ప్రింటింగ్ ప్రెస్ చిరునామాతో మూడు ప్రతులను అందచేయాలని , పరిశీలన తదుపరి అనుమతులు జారీ చేయనున్నట్లు చెప్పారు . సామాజిక మాధ్యమాలు , ప్రింటు , ఎలక్ట్రానిక్ మీడియాలలో వచ్చే పెయిడ్ న్యూస్ ను పరిశీలించి వ్యయాన్ని లెక్కించి సంబంధిత అభ్యర్థుల ఖర్చుకు జమచేయనున్నట్లు చెప్పారు . పెయిడ్న్యూస్ తదితర అంశాలపై ఖర్చుల వివరాలను వ్యయ పరిశీలన బృంధానికి అందచేయాలని చెప్పారు. ఎన్నికల సంబంధిత ప్రకటనలు ప్రచారాలపై గట్టి నిఘా పెట్టాలన్నారు . ప్రకటన , ప్రచారానికి ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియాలలో ఖర్చు విషయమై రేట్ కార్డు ప్రకారం ఎప్పటికప్పుడు సంబంధిత పార్టీ అభ్యర్థుల ఖర్చులో పొందుపర్చే విధంగా వ్యయ పరిశీలకునికి సమర్పించాలన్నారు . ఎన్నికల విధులు అత్యంత కీలకమయినవని , సమర్థవంతంగా నిర్వర్తించాలని ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ తెలిపారు . ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు , జిల్లా పౌరసంబంధాల అధికారి ఎస్.శ్రీనివాసరావు , ఎంసిఎంసి కమిటీ సభ్యులు శ్రీనివాసన్ , జునుమాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బూటకపు ఎన్నికలను బహిష్కరించండి

**–బిజెపి, బిఆర్ఎస్ లను ఓడించండి : ఆజాద్ పేరిట లేఖ విడుదల**

**చర్ల, అక్టోబర్ 12 (మనం న్యూస్):** ఎన్నికలను బహిష్కరించాలని, బిజెపి, బీఆర్ఎస్ లను ఓడించాలంటూ సోషల్ మీడియా వేదికగా గురువారం మావోయిస్టులు లేఖను విడుదల చేశారు. ఈ మేరకు ఆజాద్ పేరిట లేఖ విడుదలైంది. ఎన్నికలు రానే వచ్చాయని. రాష్ట్రంలో, దేశంలో 10 సంవత్సరాల బి.ఆర్.ఎస్, బిజెపి పాలన మూలంగా పేదల బ్రతుకులో ఎలాంటి మార్పు లేదని. అధికారం కోసం అత్యంత అవినీతిపరులు, దుర్మార్గులు గత పాలనలో చేసిన అవినీతి, అక్రమాలన్నింటినీ మరిచి తాము నిజాయితీ కలిగిన, అవినీతి రహిత, పారదర్శకమైన పాలకులమంటూ సిగ్గు ఎగ్గు లేకుండా ప్రజల ముందుకు తిరిగి వస్తున్నారని పేర్కొన్నారు. అధికారం ఉన్నంతకాలం ప్రజల సంక్షేమాన్ని, ప్రజల మౌలిక సమస్యలను గాలికి వదిలారని. అధికారం సాధించడమే ప్రధాన లక్ష్యంగా ప్రజల రాజకీయ వెనుకబాటుతనాన్ని ఆసరాగా చేసుకొని అబద్ధపు వాగ్దానాలు, డబ్బు, మద్యం,కులం మతం పేరుతో ఓట్లు కోసం తిరిగి అవే పార్టీలు ప్రజలను మరో మారు వంచించడానికి వస్తున్నాయని. గతంలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేదని. ఎన్నికలు రాగానే రైతుబంధు,దళిత బంధు,బీసీ బందు, గిరిజన బంధు అంటూ ప్రజలను మాయ చేస్తుందని. దళితులకు మూడు ఎకరాల భూమిని ఇస్తామని చేసిన వాగ్దానాన్ని గద్దెనెక్కిన నాడే మరిచిందని అన్నారు. ఆదివాసి చట్టాలను తుంగలో తొక్కి హరితహారం, యురేనియం, టైగర్ జోన్ పేర్లతో వ్యవసాయ భూముల నుండి, అడవుల నుండి గెంటి వేస్తూనే మరో పక్క కొద్దిమంది పోడుభూములకు పట్టాలు ఇచ్చి ఆదివాసుల సానుభూతిని పొందాలనుకుంటుందని పేర్కొన్నారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కేసీఆర్ రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించిన దాఖలాలు లేవని, కౌలు రైతులు కూలీల సమస్యలు ప్రభుత్వానికి పట్టవా అని అన్నారు.

సరైన విత్తనాలు, ఎరువులు ఇవ్వలేదని. ధరణి పోర్టల్ ద్వారా రైతుల భూములను, భూస్వాముల, బిఆర్ఎస్ నాయకుల అక్రమనలకు అవకాశాలు కల్పించారని రాష్ట్రంలో, దేశంలో నిరుద్యోగం పెరిగి పెద్దదవుతుందని. నిరుద్యోగులు ఉద్యోగ నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్న ఫలితం శూన్యమని. దేశంలో మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం గత 9 1/2 సంవత్సరాలుగా అధికారంలో ఉండి దేశాన్ని పెను ప్రమాదంలోకి నెట్టిందని అంటూ మావోయిస్టులు విడుదల చేసిన లేఖలు పేర్కొన్నారు.

# పోలంపల్లి ప్రాథమిక పాఠశాల లో బతుకమ్మ వేడుకలు



**కారేపల్లి, అక్టోబరు 12 (మనం న్యూస్):** కారేపల్లి మండల పరిధిలోని పోలంపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల పూలను సేకరించి విద్యార్థులు బతుకమ్మను పేర్చి, ఆట పాటలతో బతుకమ్మ వేడుకను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజ్మీర వీరు నాయక్ మాట్లాడుతూ దసరా సెలవులు ప్రకటించిన నేపథ్యంలో విద్యార్థులచే బతుకమ్మ వేడుకలు జరుపుకోవడం జరిగిందన్నారు. నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తు అని, వారికి సంస్క ృతి సాంప్రదాయాల పైన అవగాహన కల్పించడంలో భాగంగా పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. వివిధ రకాల పూల గురించి తెలుపుతూ , విద్యార్థులలోని సృజనాత్మకతను బయటకు తీయడం జరుగుతుందని, బతుకమ్మ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. అనంతరం దగ్గర లో ఉన్న నీటి కుంట లో పేర్చిన బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో సహా ఉపాధ్యాయులు కె. సుందర్, అంగన్వాడి టీచర్ జబ్బ వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ఏన్కూరులో ముమ్మరంగా వాహనాల తనిఖీ



**ఏన్కూరు, అక్టోబర్ 12(మనం న్యూస్):** రాష్ట్రంలో సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఏన్కూరులో పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేపడుతున్నారు. గురువారం మండల కేంద్రంలో ఎస్ఐ బాదావత్ రవి ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. కార్లు, ట్రాలీలు, ద్విచక్ర వాహనాలతో పాటు ఇతర వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఎటువంటి ఆధారాలు లేకుండా నగదు తరలిస్తే సీజ్ చేస్తామని ఎస్ఐ బాదావత్ రవి తెలిపారు. మండలంలో జిల్లా సరిహద్దు ఉండడంతో చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి వాహనాలను తనిఖీ చేస్తున్నారు. ఎన్నికల నిబంధనల్లో భాగంగా ఇప్పటికే మండల వ్యాప్తంగా ఉన్న ఫ్లెక్సీలు, బ్యానర్లను అధికారులు తొలగించారు. దివంగత రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేశారు. కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రవి, నరేష్ పాల్గొన్నారు.

# జీవి అకాడమీ నందు ఘనంగా బతుకమ్మ సంబరాలు





**మధిర, అక్టోబర్ 12 ( మనం న్యూస్):** తెలంగాణలో అతిపెద్ద పండుగైన దసరా ఉత్సవాల్లో భాగంగా మధిర జీవి అకాడమీ నందు ఘనంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. రేపటి నుండి పాఠశాల కు సెలవు ప్రకటించడంతో ముందుగానే జీవి అకాడమీ నందు బతుకమ్మ వేడుకలను పాఠశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా విద్యార్థులు ఈవిధ రకాల పువ్వుల తో బతుకమ్మలను తయారు చేసుకొని పాఠశాలలను తీసుకొని వచ్చి వాటిని ఒకచోట చేర్చి బతుకమ్మ పాటలతో గౌరమ్మను పూజించారు. విద్యార్థులందరూ సాంప్రదాయ దుస్తులను అలంకరించుకొని భక్తి భావంతో గౌరమ్మను పూజించి మళ్లీ రా బతుకమ్మ అని చెరువులో వదిలి గౌరమ్మ ఆశీస్సులను అందుకున్నారు .ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన కోలాటం నృత్యం ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ వెంపటి గోపీచంద్, పాఠశాల ప్రిన్సిపల్ టి శ్రీనివాసరావు , బ్రాంచ్ హెడ్ ఎస్ రాజేశ్వరి, ఎండి నాహార్ సుల్తాన్, శ్రీదేవి, విద్యా, పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏన్కూరు ఎంపీఓగా జీవీఎస్ నారాయణ



**ఏన్కూరు, అక్టోబర్ 12(మనం న్యూస్):** ఏన్కూరు మండల ఎంపీఓగా జీవీఎస్ నారాయణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గత కొన్నేళ్లుగా ఎంపీఓ పోస్టు ఖాళీగా ఉన్నది. ఎట్టకేలకు కామేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీఓగా విధులు నిర్వహిస్తున్న జీవీఎస్ నారాయణ బదిలీపై ఏన్కూరు వచ్చారు. ఇప్పటివరకు సూపరింటెండెంట్ గా, ఇంచార్జ్ ఎంపీడీవోగా పని చేస్తున్న తుమ్మలపల్లి కృష్ణ అదనంగా ఎంపీఓ బాధ్యతలు నిర్వహిస్తున్నది తెలిసిందే. ఇన్నాళ్లకు జిల్లా అధికారులు ఇక్కడ ఎంపీఓను నియమించారు.

# యుపిఎస్ ఖమ్మంపాడు పైలెట్ ప్రాజెక్ట్ అల్పాహారం ముగింపు



**మధిర, అక్టోబర్ 12(మనం న్యూస్):** మధిర నియోజకవర్గం లో అల్పాహారం పైలెట్ ప్రాజెక్టు గా ఎంపికైన మధిర మండలం లోని యుపిఎస్ ఖమ్మంపాడులోని 116మంది విద్యార్థులకు ఈ నెల 6 వ తేదీ నుండి 12 వ తేదీ వరకు 6 రోజులు పాటు దాతల సహకారంతో అల్పాహారం అందించడం జరిగిందని ఎం ఈ ఓ ప్రభాకర్ తెలిపారు.అల్పాహారం అందించిన దాతలు ఖమ్మంపాడు గ్రామస్థులు దొండపాటి. వెంకటేశ్వరరావు, సామినేని.సురేష్,కళ్యాణపు వెంకయ్యకు విద్యాశాఖ తరుపున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈకార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తూమాటి.కృష్ణా రెడ్డి,ఉపాధ్యాయులు ఎస్.కె. మదార్,కొమ్ము.శ్రీనివాసరావు,బ్రహ్మ రెడ్డి,సునీత,జ్యోతి పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయుడికి గ్రామస్తుల సన్మానం

**మధిర, అక్టోబర్ 12(మనం న్యూస్):** మధిర మండలంలోని మాటూరు ఉన్నత పాఠశాల నుంచి బదిలీపై మడుపల్లి ఉన్నత పాఠశాలకు వెళ్లిన ఉపాధ్యాయులు కంచిపోగు ఆదాముకు గురు వారం మాటూరు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, గ్రామస్తులు ఘన సన్మానం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆదాము సార్ కు పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పుష్పగుచ్చాలను అందిస్తూ దుస్సాలువతో ఘనంగా సన్మానించడం జరిగింది. తదుపరి తరగతుల వారీగా ప్రత్యేక జ్ఞాపికలు అందజేశారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ప్రజలందరి చూపు.. కాంగ్రెస్ వైపు..

**కారేపల్లి, అక్టోబరు 12 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరూ చూపు కాంగ్రెస్ వైపేనని కాంగ్రెస్ నాయకులు నాగండ్ల జగన్ అన్నారు. గురువారం కారేపల్లి లో ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం పై అన్ని వర్గాలలో స్పష్టమైన వ్యతిరేకత కనిపిస్తోందని రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. మరోసారి ప్రజలందరికీ సంక్షేమ పాలన లభించనుందన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ ల పథకం, ఇతర డిక్లరేషన్లతో తెలంగాణ రాష్ట్రంలో అధికారం దాదాపు ఖరారైందన్నారు. వైరా నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించేందుకు కార్యకర్తలు, నాయకులు అంతా కృషి చేయాలని కోరారు.



## పలు కుటుంబాలకు విజయబాయి పరామర్శ

**ఏన్కూరు, అక్టోబర్ 12(మనం న్యూస్):** మండలంలో అనారోగ్యంతో మృతి చెందిన పలు కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకురాలు బానోతు విజయబాయి పరామర్శించారు. గురువారం మండల పరిధిలోని టిఎల్ పేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన గిద్దగిరి శ్రీనివాసరావు దశదినకర్మకు హాజరై మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతి తెలిపారు. అంతకుముందు కాలనీ నాచారం, బురదరాఘవాపురం, లచ్చగూడెం గ్రామాల్లో ఇటీవల మృతి మృతుల కుటుంబాలను విజయబాయి పరామర్శించారు. అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ముక్తి వెంకటేశ్వర్లు, స్వర్ణ ప్రహ్లాదరావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, నల్లమల శివకుమార్, గిద్దగిరి సత్యనారాయణ, సక్రు నాయక్, గుగులోతు శోభన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## సీఆర్పీఎఫ్ క్యాంప్‌లో కొండచిలువ హల్ చల్

**చర్ల, అక్టోబర్ 12(మనం న్యూస్):** చర్ల మండల పరిధిలోని కలివేరు సీఆర్పీఎఫ్ 151 బెటాలియన్ క్యాంప్ ఆవరణలో ప్రత్యక్షమైన సుమారు పది అడుగుల కొండచిలువను అటవీశాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పైశాచిక ఆనందం కోసం కొందరు మూగజీవాలను హింసించి చంపేస్తున్న ఈ రోజుల్లో సీఆర్పీఎఫ్ క్యాంపులో జవాన్లు కొండచిలువనే కాపాడారు. మండల పరిధిలోని కలివేరులోఉన్న సీఆర్పీఎఫ్ 151 బెటాలియన్ క్యాంపు చుట్టుపక్కల అడవిని తలపించే విధంగా చెట్లు పొదలు ఉన్నాయి. తన ఆహారం వెతుకులాటలో ఎటు నుంచి వచ్చిందో సుమారు 10 అడుగుల పొడవు గల ఓ కొండచిలువ సీఆర్పీఎఫ్ క్యాంపులో ప్రత్యక్షమైంది. వెంటనే అది గమనించిన జవాన్లు కొండచిలువకు ఎటువంటి హాని తల పెట్టకుండా సురక్షితంగా బంధించి అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న అటవీశాఖ అధికారులు కొండచిలువను స్వాధీన పరుచుకొని దగ్గరలోని అడవి ప్రాంతంలో వదిలేస్తామని డిఆర్ఓ అచ్చయ్య నాయక్ తెలిపారు. క్యాంపులో ప్రవేశించిన కొండచిలువ విషపూరితమైనది కాదని పై అధికారుల ఆదేశాల మేరకు దీనిని అడవిలో వదిలి పెట్టడం జరుగుతుందని తెలిపారు. అడవి జంతువులు కనబడితే వాటికి ప్రాణహాని తలపెట్టకుండా అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాలని గ్రామస్తులను కోరారు.



## హెడ్ కానిస్టేబుల్ శ్రీదేవి దశదిన కర్మకు హాజరైన ఎస్పీ

### – శ్రీదేవి మరణం పోలీస్ శాఖకు తీరనిలోటు

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 12 (మనం ప్రతినిధి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో గత నెల 30వ తారీఖున భద్రాచలం బందోబస్తు నిమిత్తం వెళ్లి ప్రమాదవశాత్తు కాలువలో జారిపడి మరణించిన హెడ్ కానిస్టేబుల్ శ్రీదేవి దశదిన కర్మకు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి హాజరయ్యారు. ఆమె చిత్రపటానికి పూలు చల్లి నివాళులర్పించారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో కలిసి సహపంక్తి విందులో పాల్గొన్నారు. శ్రీదేవి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె మరణం జిల్లా పోలీస్ శాఖకు తీరని లోటని, మంచి అధికారిగా పేరు ప్రతిష్టలు సాధించుకున్నారని అన్నారు. దురదృష్టవశాత్తు జరిగిన సంఘటన వలన శ్రీదేవిని కోల్పోవడం చాలా బాధాకరం అన్నారు. శ్రీదేవి కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ శాఖలో పనిచేసే అధికారులు,సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్,ఏఆర్ అడిషనల్ ఎస్పీ ఇ.విజయ్ బాబు,కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్, డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు మరియు జిల్లాలోని సిఐలు,ఆర్ఐలు,ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.



## రిలే నిరాహార దీక్షలు విరమణ

**బూర్గంపహాడ్, అక్టోబర్ 12 (మనం న్యూస్):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామం లో మెయిన్ సెంటర్ నందు మండల తెలుగుదేశం పార్టీ టిఎన్ టియుసి ,ఐటిసి పి.ఎస్.పి.డి ఆధ్వర్యంలో గత 31 రోజుల నుండి రిలే నిరాహార దీక్షలు, మహిళలతో సామూహిక రిలే నిరాహార దీక్షలు కొనసాగించడమనే విషయం తెలిసిందే.తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన కారణం చేత ఈరోజు ఎన్నికల అధికారి పిఒ ఆదేశాలు మేరకు పోలీసు వారు టెంటు వద్దకు వచ్చి రిలే నిరాహార దీక్ష టెంట్ తొలగించవలసినదిగా సమాచారం ఇవ్వడం జరిగింది.కావున ఎన్నికల నిబంధనలను గౌరవిస్తూ తెలంగాణ ఎన్నికల సమరంలో తెలుగుదేశం పార్టీ తరుపున పినపాక నియోజకవర్గంలో టీడీపీ పార్టీ అభ్యర్థిని నిలబెట్టి విజయం సాధించే కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనడానికి మండల టిడిపి అధినాయకత్వం నిర్ణయం తీసుకొని రిలే నిరాహార దీక్ష కార్యక్రమాన్ని విరమిస్తున్నామని తెలియజేయడం జరిగింది.గత నెల రోజుల నుంచి దీక్షలో పాల్గొన్న వారు టెంట్ వద్దకు వచ్చి సంఘీభావం తెలియజేసిన ప్రతి ఒక్కరికి ఒక్కరికి పేరుపేరునా మండల తెలుగుదేశం పార్టీ ధన్యవాదాలు తెలియజేస్తుంది.ఈరోజు రిలే నిరాహార దీక్ష ముగింపు కార్యక్రమంలో టిఎన్ టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు, మండల టిడిపి అధ్యక్షులు తాళ్లూరు జగదీశ్వర్, టిఎన్ టియుసి స్టేట్ కార్యవర్గ సభ్యులు గల్లా నాగభూషయ్య మండల పార్టీ నాయకులు కాకర్ల సత్యనారాయణ టిఎన్ టియుసి (ఐటిసి పిఎస్ పిడి) అధ్యక్షులు కనకమెడల హరిప్రసాద్ , సింగమనేని శ్రీనివాసరావు, నాగూర్ వలి, సంజీవ్ రావు, చవా రవి, పోటు నరేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.



## అర్ఎంపి లు పరిధి దాటి వైద్యం చేస్తే చర్యలు

### డిప్యూటీ డీ.ఎం.హెచ్.వో రాజ్ కుమార్

**చర్ల, అక్టోబర్ 12( మనం న్యూస్):** ఆర్ఎంపీలు తమ పరిధి దాటి వైద్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఉపఅధికారి డాక్టర్ రాజకుమార్ హెచ్చరించారు. కొయ్యూరు ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం ఆర్ఎంపీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ఎంపీలు డాక్టర్లుగా చెలామణి అవుతూ పరిధికి మించిన వైద్యం చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు.వచ్చే వైరల్ జ్వరాలకు ఎక్కువ డోస్ లో యాంటీబయోటిక్ లు వాడి, రోగులలో రోగనిరోధక శక్తిని తగ్గేటట్టు చేయవద్దని హెచ్చరించారు. జ్వరం వస్తే డెంగ్యూ జ్వరమని ప్రజలను భయాందోళనకు గురిచేస్తూ కమిషన్ల కోసం తమకు తెలిసిన డాక్టర్ల వద్దకు వెళ్ళమని చెప్పటం సరైనది కాదని తెలిపారు. తమ వద్దకు వచ్చిన బాధితుడికి ప్రథమ చికిత్స అందించి దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి పంపించాలని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా వైద్యం అందించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో డాక్టర్ శ్రీధర్, డాక్టర్ దివ్య నయన, డి.పి.ఎం.ఓ లు చింత సత్యనారాయణ, ముత్యాలరావు, హెచ్ ఇ ఓ కృష్ణయ్య, సబ్ యూనిట్ ఆఫీసర్ హనుమంత్, హెల్త్ అసిస్టెంట్ నరసింహారావు, మండల గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.



## ఆత్మ కమిటీ అధ్యక్షులు లకావత్ వెంకటేశ్వర్లు కి ఘన సన్మానం

**భద్రాచలం, అక్టోబర్ 12( మనం న్యూస్):** భద్రాచలం పట్టణానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు సుపరిచితులు లయన్ గాదె మాధవరెడ్డి లకావత్ వెంకటేశ్వర్లు ని ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ రైతులకి మంచి సర్వీస్ ని అందించాలని,అలాగే జిల్లా దిశా కమిటీ మెంబర్ గా ఎన్నికైనందున బాధితులకి తగిన న్యాయం చేకూర్చేలా ప్రజల పట్ల ఆధారాభిమానాలతో చక్కటి సహృదయంతో సహాయాన్ని అందించాలని అన్నారు. అందరితో చక్కగా మెలగాలని ఎల్వి ని ఆకాంక్షించారు. ఇంకా ముందు ముందు ఎన్నో పదవులు అలంకరించాలని ఆకాంక్షించి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ యొక్క పదవీకాలం మొత్తం కూడా తనకిచ్చినటువంటి బాధ్యతని గౌరవప్రదంగా సేవలో నిమగ్నం అవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి సభ్యులు బిఆర్టియు జిల్లా అధ్యక్షులు సానికొమ్ము శంకర్ రెడ్డి పాల్గొన్నారు



# మహబూబాబాద్

## ఉపాధి పనులను వేగవంతం చేయాలి: కలెక్టర్ కె.శశాంక



**మహబూబాబాద్, అక్టోబర్12(మనం ప్రతినిధి):** ఎన్. ఆర్.ఈ.జి.ఎస్ ద్వారా మంజూరైన పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కె.శశాంక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా ఫారెస్ట్ అధికారి రవికిరణ్ తో కలిసి ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ పనుల పర్యవేక్షణ పై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 9 మండలాలలో ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ ద్వారా సాంక్షన్ అయిన పనులను పూర్తి చేయాలని ఎన్నికల ప్రవర్తన నియామావాలి ఉన్నందున మండలాలలో గ్రామాల్లో కేవలం సాంక్షన్ అయి పెండింగ్ లో ఉన్న పనులను మాత్రమే త్వరగా పూర్తిచేయాలన్నారు. ఫారెస్ట్ రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఇంకా ఏమైనా అత్యవసర పనులకు ఎలక్షన్ కమిషన్ వారి ఆదేశాలకనుగుణంగా మంజూరు చేసుకొని పనులను పూర్తి చేయుట జరుగుతుంది కావున ప్రస్తుతం ఉన్న పెండింగ్ పనులను పూర్తి చేసుకుంటూ వారానికి ఒకసారి వాటి స్థితిని పరిశీలించుకోవాలని అధికారులకు సూచించారు. పూర్తిచేసిన పనుల నివేదికలను రోజు వారీగా తెప్పించుకోవాలని డి.ఆర్.డి.ఏ పి.డి.ని ఆదేశించారు.డి.ఎఫ్.ఓ రవికిరణ్ మాట్లాడుతూ మండలాలలో పనులు జరిగే ప్రతిచోట రేంజ్ అధికారులు తప్పనిసరిగా ఉండాలని ట్రెంచింగ్ పనులలో రెవెన్యూ అధికారులకు అలైన్మెంట్ కు సంబంధించిన సందేహాలు ఉంటే నివృత్తి చేసుకొని పనులు త్వరగా జరిగేందుకు రెవెన్యూ అధికారులకు సహకరించి పనులు త్వరగా పూర్తి అయ్యే విధంగా చూడాలన్నారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో డి.ఆర్.డి.ఏ పి.డి సన్యాసయ్య, డివిజనల్, రేంజ్ అటవీ అధికారులు, ఎం.పి.డి.ఓ లు,తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి ప్రతిభ పురస్కార్-2023కు దరఖాస్తుల ఆహ్వానం

**తొర్రూర్, అక్టోబర్ 12 (మనం న్యూస్):** తొర్రూర్ పోపా ఆధ్వర్యంలో పద్మశాలి ప్రతిభా పురస్కార్ వందేమాతరం ఫౌండేషన్ నందు ఈ నెల 20న శుక్రవారం రోజున నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. తొర్రూర్ డివిజన్ పరిధిలోని తొర్రూర్, పెద్ద వంగర , నెల్లికుదురు ,దంతాలపల్లి, నరసింహుల పేట, మరిపెడ, చిన్న గూడూరు కు చెందిన 10వ తరగతి, ఇంటర్మీడియట్ గవర్నమెంట్ మరియు ప్రైవేట్ లలో చదివిన, ఎన్ఐటి,ఐఐటి బిఏఎంఎస్,బీడీఎస్, ఎంబీబీఎస్, పీజీ మెడిసిన్ లలో సీటు సాధించిన విద్యార్థులకు మరియు ఈ సంవత్సరంలో నూతనంగా వివిధ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులు పద్మశాలి పురస్కార అవార్డు కోసం దరఖాస్తులను వాట్సాప్ ద్వారా ఈ నెంబర్ (9441055082)కు ఈ నెల 17న సాయంత్రం 5 గంటల లోపు పంపగలరని తెలిపారు.

## టిఆర్ఎస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మంగళపల్లి శ్రీనివాస్



**తొర్రూర్, అక్టోబర్ 12 (మనం న్యూస్):** తొర్రూర్ మండలం గుడిబండ తండ శివార్ జమలా తాండకు చెందిన బానోత్ బాలు కూతురు, టిఆర్ఎస్ సోషల్ మీడియా విభాగం గ్రామ శాఖ అధ్యక్షుడు అధ్యక్షులు బానోత్ అశోక్ బాబాయ్ కూతురు అయిన బానోత్ మైబా (23 ) అకస్మాత్తుగా చనిపోగా ఇంటికి జడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ వెళ్లి పార్థువదేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో గుడి బండ తండా సర్పంచ్ లకావత్ శోభన యాకూబ్, బిఆర్ఎస్ అధ్యక్షుడు యాకూబ్, నాయకులు రాము, సోమ్లా, వాంకుడోత్ యాకూబ్, తండావాసులు ,యూత్ మహిళలు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఆడిన ఆశ్రమ విద్యార్థులు ఉపాధ్యాయులు



**గార్ల, అక్టోబర్ 12(మనం న్యూస్):** గార్ల పట్టణ కేంద్రంలోని ఆశ్రమ పాఠశాలలో బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.కోటేశ్వరి ఆద్వర్యంలో గురువారం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థినిలు ఉపాధ్యాయులు బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించి బతుకమ్మలను పాకాల ఏటిలో నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి. శ్రీనివాసరావు, బి.లక్ష్మీదేవి, యం. రుక్కి, బి. అనురాధ, ఎం. రాము, వై ఎల్లయ్య, ఈ.పద్మ, టి. తులసీదాస్, ఎం. రామ కుమారి, సిహెచ్. సైదులు, బి. చంద్ర సింగ్, ఎం. వెంకట్ రామ్, బి. సుశీల, ఎల్.పుల్లారావు, బి. లచ్చిరాం, బి. సోనియా, జి. నాను, వి.అలివేలు, టి. రజిని పాఠశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.

## అక్రమ మద్యంపై ఎస్ఐ కొరడా



**గార్ల, అక్టోబర్ 12(మనం న్యూస్):** అక్రమంగా మద్యం నిల్వలు చేసిన వ్యక్తులపై గార్ల ఎస్ఐ బానోత్ వెంకన్న కొరడా జులుపించారు. గురువారం రాబోయే సాధారణ ఎన్నికలను ను దృష్టిలో పెట్టుకొని మండల పరిధిలోని మర్రిగూడెం బుద్ధారం గ్రామ పంచాయతీలలో ఉన్న బెల్టు షాపులపై దాడులు నిర్వహించి అక్రమంగా మద్యం కలిగి ఉన్న బోడ మంగ్య ఇస్లావత్ రాములుపై కేసు నమోదు చేసి సుమారు 9500 రూపాయల విలువ గల మద్యం సీసాలను స్వాధీనపరచుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకన్న మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు సహకరించాలని ఎవరైనా మండలంలో అక్రమంగా మద్యం కలిగి ఉంటే వారిపై కూడా చర్య తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## మున్సిపాలిటీలో అభివృద్ధికి నోచుకొని ఆరో వార్డు

### హామీలకే పరిమితమైన పలు అభివృద్ధి పనులు



**తొర్రూరు, అక్టోబర్ 12 (మనం న్యూస్):** మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు పట్టణ కేంద్రంలోని మున్సిపాలిటీ అంబేద్కర్ నగర్ ఆరో వార్డు మాత్రం రెండు ధఫాలు అధికారం కొనసాగించినా కూడా అభివృద్ధికి ఏ మాత్రం నోచుకోలేదని హామీలకే తప్ప ఏ ఒక్క అభివృద్ధి పని కూడా కనపడట్లేదని తొర్రూర్ మున్సిపాలిటీ ఆరో వార్డుకు చెందిన ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తూ ఆరోపిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ రెండుసార్లు అధికారంలోకి వచ్చి 9సంవత్సరాలు అధికారంలో ఉండి కూడా ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కడమే తప్ప ఏ ఒక్క హామీని నెరవేర్చిన దాఖలాలు లేవని విమర్శించారు. ఏ రాష్ట్రంలో లేని అంతగా తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే పథకాలు ప్రవేశపెడుతూ ప్రజల పక్షాన నిలుస్తున్న ప్రభుత్వమని ప్రగల్భాలు పలుకుతూ బంగారు తెలంగాణ పేరుతో తన కుటుంబాన్ని బంగారు కుటుంబం గా మార్చుకున్నాడు తప్ప తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చారని వారు విమర్శించారు. తొర్రూరు మున్సిపల్ పట్టణ కేంద్రంలో ఆరో వార్డు ప్రజలు వేసిన ఓట్లతో గెలిచి చైర్మన్ పీఠం దక్కించుకున్న మున్సిపల్ చైర్మన్ మాత్రం తను గెలిచిన వార్డుకు మాత్రం వచ్చిన నిధులనే పక్క వార్డులకు పంపించి తను గెలిచిన వార్డును మాత్రం మరిచారని వారన్నారు. తొర్రూరు ప్రజలందరూ బోనాలు చెల్లించే ముత్యాలమ్మ గుడి కూడా ఆరో వార్డులోనే ఉన్నందున ప్రతి బోనాల పండుగకి ప్రజలు సరైన రోడ్డు సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరో వార్డు ప్రధాన రహదారి అయిన ముత్యాలమ్మ దేవాలయానికి వెళ్లే దారి కూడా సిసి రోడ్డు వేయించాలని అన్నారు. ఎస్సీలకు సంబంధించి ప్రభుత్వం అందజేస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయంలో ఇండ్లు ఉన్న అధికార పార్టీకి చెందిన నాయకులకు మాత్రమే ఇండ్లు ఇచ్చి ఇల్లు లేని ఇతర పార్టీలకు చెందిన నిరుపేదలకు మాత్రం ఇండ్లు ఇవ్వనని మా పార్టీకి చెందిన వారికి మాత్రమే ఇండ్లు ఇస్తానని చైర్మన్ మాట్లాడడం సరికాదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఇండ్ల పథకాల డబ్బులు చైర్మన్ ఇంట్లో నుంచి ఇస్తున్నాడా అని ప్రశ్నించారు. ఇకనైనా అంబేద్కర్ నగర్ లోని ఇండ్లు లేని నిరు పేదలకు ఇండ్లు అందించాలని.. కాలనీలో సిసి రోడ్లతోపాటు... సైడ్ కాలువల నిర్మాణాలు చేపట్టి ఆరో వార్డు అభివృద్ధికి కృషి చేయాలని ఆరో వార్డుకు చెందిన ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళపల్లి యాకయ్య, సదిన్, రామచంద్రు, యాకయ్య, వెంకన్న, ధర్గయ్య, మహేష్ లు డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్‌లో చేరిన ముద్దం విక్రమ్ రెడ్డి

### - రేవంత్ రెడ్డి సమక్షంలో చేరిక



**తొర్రూరు, అక్టోబర్ 12 (మనం న్యూస్):** మండలంలోని అమ్మాపురం ఎంపీటీసీ, ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముద్దం విక్రమ్ రెడ్డి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.గురువారం హైదరాబాదులో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో విక్రమ్ రెడ్డి కాంగ్రెస్ లో చేరారు.మండలంలోని అమ్మాపురం గ్రామంలో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచి ఎంపీటీసీగా గెలిచిన విక్రం రెడ్డి గత కొంతకాలంగా ఏ పార్టీ లో చేరకుండా ప్రజా సమస్యలపై పోరాటాలు చేశారు. కమ్యూనిస్టు ఉద్యమ శిఖరం, విక్రమ్ తండ్రి ముద్దం శ్రీనివాస్ రెడ్డి అకాలంగా మృతిచెందగా ఆయన పేరిట ఎమ్మెస్సార్ ట్రస్ట్ ఏర్పాటు చేసి పేదలకు అండగా నిలిచారు. తండ్రి స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చిన విక్రం రెడ్డి పేద ప్రజల పక్షాన అనేక సమస్యలపై పోరాడారు.ఇటీవల కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో భేటీ అయిన విక్రం రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని నమ్మి ఆ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా విక్రం రెడ్డి మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుందని నమ్మి ప్రజాసేవ కోసం పార్టీలో చేరినట్లు తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి గెలుపు కోసం అంకితభావంతో కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ హయాంలోనే తొర్రూరు మండలం అన్ని విధాల అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు.విక్రం రెడ్డి తో పాటు తొర్రూరు మున్సిపాలిటీ 8వ వార్డు కౌన్సిలర్ నరుకుటి గజానంద్ సైతం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమరాజ శేఖర్, సీనియర్ నాయకులు కందాడి అచ్చిరెడ్డి, కందాడి అశోక్ రెడ్డి , నాయకులు రాంబాబు, మిత్తింటి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

12 మనం | Follow : @Manamnews | శుక్రవారం | ఖమ్మం | 13 10 2023 | www.manamnews.com | epaper.manamnews.com | ఖమ్మం

# వర్కింగ్ జర్నలిస్టులను పూర్తిగా విస్మరించిన మంత్రి ఎర్రబెల్లి

## –జర్నలిస్టులకు అందని ద్రాక్షగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు
## –స్థానికేతరులకు డబుల్ బెడ్ రూములు కేటాయింపు
## –40 మంది విలేకరులకు దొంగ సాటుగా ఇండ్ల పట్టాలను ఇవ్వడంలో మర్మం ఏమిటో?

**తొర్రూర్, అక్టోబర్ 12 (మనం న్యూస్):** వర్కింగ్ జర్నలిస్టులను మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు విస్మరించారని, స్థానికేతరులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించారని పలువురు జర్నలిస్టులు పేర్కొన్నారు. తొర్రూర్ పట్టణ కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో తొర్రూరు పట్టణ, మండల కేంద్రానికి చెందిన స్థానిక వర్కింగ్ జర్నలిస్టులు సంయుక్తంగా మాట్లాడుతూ పట్టణ కేంద్రంలో గత 6, 9 సంవత్సరాల నుండి వివిధ పత్రిక రంగాలలో పనిచేస్తూ



ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్యం చేస్తున్న తమకు ప్రభుత్వం న్యాయం చేయలేదన్నారు. తొర్రూరు పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి జర్నలిస్టులకు ఇంటి స్థలాలకు బదులు డబుల్ బెడ్రూమ్స్ ఇండ్లను అర్హులకు కాకుండా అనర్హులైన, మంత్రి ఎర్రబెల్లికి ఊడిగం చేసే జర్నలిస్టులకు ఇచ్చారని పేర్కొన్నారు. దీనిపై అధికారుకల దృష్టికి తీసుకపోవడంతో సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఇచ్చిన ఇండ్ల పట్టాలను 40మంది జర్నలిస్టు నుండి తిరిగి తీసుకున్నారని పేర్కొన్నారు. ఎర్రబెల్లి వ్యవహారాలను చూసుకుంటున్న ఒక జర్నలిస్టు నాయకుడు దయాకర్ రావుకి లేనిపోని మాయ మాటలు చెప్పి అక్రిడేషన్ కార్డు ఉన్న జర్నలిస్టులకే డబుల్ బెడ్ రూమ్ ఇస్తామని మంత్రితో చెప్పించడంతో జర్నలిజంను నమ్ముకొని జీవిస్తున్న నిజమైన వర్కింగ్ జర్నలిస్టులకు మొండి చేయి మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రిడేషన్ కార్డులున్నాయంటూన్న జర్నలిస్టులు ఒక పేపర్లో పనిచేస్తూ మరో పేపర్ పై అక్రిడేషన్ పొందడం, అక్రిడేషన్ పొందిన జర్నలిస్టులు వార్తలు రాకపోవడం జరుగుతుందని తెలుపుతూ అక్రిడేషన్ పేరుతో జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అంటూ దారి ద్ర్యరే ఖకు దిగువన ఉన్న జర్నలిస్టుల భార్యల పేర్లపై డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎలా ఇస్తారని ప్రశ్నించారు. జర్నలిస్టులుగా కొనసాగుతున్న వారి పేర్లపై అక్రిడేషన్లు ఉంటే జర్నలిస్టుల సతీమణులకు డబుల్ బెడ్ రూములు ఇచ్చారని వాపోతున్నారు. జర్నలిస్టులు గా కొనసాగుతున్న కొంతమంది భార్యలకు ప్రభుత్వ ఉద్యోగాలు ఉన్నప్పటికీ బిలో ప్రాపర్టీ కింద డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. ఇప్పటికైనా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, అతని పార్టీకి చెందిన కొంతమంది జర్నలిస్టు నాయకులు స్థానిక వర్కింగ్ జర్నలిస్టులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ లేని యెడల వర్కింగ్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో కార్యచరణను రూపొందించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వచ్చేవరకు ఉద్యమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ జర్నలిస్టుల ఫోరం జిల్లా అధ్యక్షుడు వెల్తూరి పూర్ణ రామచందర్ మాదిగ,ముస్లిం జర్నలిస్టుల ఫోరం నాయకులు మహమ్మద్ అమీర్,డివిజన్ జర్నలిస్టు నాయకులు రాజేందర్ నాయక్, స్థానిక వర్కింగ్ జర్నలిస్టు పెందోట కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# యాక్సిడెంట్ లో చనిపోయిన బాధిత కుటుంబానికి పరామర్శ

**పెద్దవంగర, అక్టోబర్ 12(మనం న్యూస్):** మండలంలోని భావోజి తండా గ్రామపంచాయతీ పరిధిలో కిష్టతండ దగ్గర బుధవారం సాయంత్రం ఆర్టీసీ బస్సు ప్రమాదంలో చనిపోయిన జాటోత్ జేత్రం కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య, మృతదేహానికి



నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల రైతు కోఆర్డినేటర్ పాకనాటి సోమారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, నాయకులు శ్రీనివాస్, గోపాల్, పుల్ సింగ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు

# మీడియా సెంటర్,ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూం ప్రారభించిన కలెక్టర్

**మహబూబాబాద్, అక్టోబర్ 12(మనం ప్రతినిధి):** సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయములోని జిల్లా పౌరసంబందాల అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ ను, మొదటి అంతస్తులోని ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూం (1950) ను అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ తో కలిసి గురువారం జిల్లా కలెక్టర్ శశాంక ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఎంసిఎంసి కమిటీ ద్వారా జిల్లాలో అనుమతి పొందిన జాతీయ పార్టీలు ప్రాంతీయ పార్టీలు ఇతరులు ఈ కేంద్రం ద్వారా ప్రచురణ పత్రాలేకాని గోడ పత్రికలేకాని సామాజిక మాధ్యమాలలో కాని ఏవైనా ప్రకటనలు చేయుటకు అనుమతులు ఇవ్వబడునని దీని కోసం నిర్దేశించినటువంటి పత్రములలో దరఖాస్తు చేసుకోవలసి ఉంటుందని రాజకీయాలకు సంబంధించిన ప్రకటనలు టీవీ చానల్ మాధ్యమం ద్వారా కానీ కేబుల్ నెట్ వర్క్ ద్వారా గాని టెలికాస్ట్ చేసినచో సంబంధిత అధికారులచే ముందస్తుగా అనుమతులు పొందవలసి ఉంటుందని అన్నారు. ముందస్తుగా అనుమతులు పొందకుండా ప్రచురణ జరిపిన టీవి కేబుల్ మాధ్యమాలను ఎటువంటి ప్రకటనలు చేసిన దీనిని ఉల్లంఘన క్రింద పరిగణింపబడుతుందని నోటీసులు జారీ చేయబడునని అన్నారు. బల్క్ ఎస్.ఎం.ఎస్ లు గాని ఆడియో–వీడియో ఎస్.ఎం.ఎస్ లు గాని సినిమాలో ప్రకటనలు, ఎఫ్.ఎం. రేడియో లోగాని ప్రకటనలు జారీ చేసినచో తప్పనిసరిగా జిల్లా ఎన్నికల అధికారి అనుమతి పొందియుండాలన్నారు. నమోదు చేసుకున్నటువంటి జాతీయ, రాష్ట్రీయ పార్టీలు మరియు ఎన్నికల



పోటీల బరిలో ఉన్న అభ్యర్థులు తప్పనిసరిగా మూడు రోజుల ముందుగా అనుమతి పొంది యుండాలని, నమోదు చేసుకోనటువంటి పార్టీలు,ఇతరులు 7 రోజుల ముందుగా దరఖాస్తు చేసుకొనియుండాలని కావున జరుగబోయే రాష్ట్ర శాసన సభ ఎన్నికలలో పాల్గొనదలచుకున్నటువంటి పార్టీలు, అభ్యర్థులు,ఇతరులు తప్పనిసరిగా పై సూచనలు పాటించాలని కలెక్టర్ తెలిపారు. మొదటి అంతస్తులోని ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూం (ఫిర్యాదుల స్వీకరణ మరియు సమాధాన కేంద్రము) (1950) ను ప్రారంభించి దూర ప్రాంతాలనుండి ఫిర్యాదు చేయదలచుకున్న వారు 1950 నెంబర్ కు ఫోన్ ద్వారా గాని సీ–విజిల్ అనే యాప్ ద్వారా గాని తమ ఫిర్యాదులు నమోదు చేసుకోవచ్చని ఈ కేంద్రం ద్వారా రాజకీయ పార్టీలు, అభ్యర్థులు మరియు ఇతరులు పొలిటికల్ గా చేసినటువంటి ఎటువంటి ఖర్చులపైన అయిన నిఘా ఉంచి, వారి యొక్క ఖర్చును నమోదు చేయడం కమాండ్ కంట్రోల్ ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారి సుధాకర్, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, డి.పి.ఆర్.ఓ.కార్యాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధార్థ హైస్కూల్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**తొర్రూరు, అక్టోబర్ 12 (మనం న్యూస్):** డివిజన్ కేంద్రంలోని సిద్ధార్థ హై స్కూల్ లో గురువారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. తీరక్క పూలతో తీర్చిదిద్దిన బతుకమ్మలను ఒక్కచోట ఉంచి విద్యార్థులు, మహిళా ఉపాధ్యాయులు ఆడి



పాడి సందడి చేశారు.ఒక్కేసి పువ్వేసి చందమామ... ఒక్క జాము ఆయే సందమామ... చిత్తూ చిత్తూల బొమ్మ శివుని ముద్దుల గుమ్మ... అంటూ పాటలు పాడారు. తీరొక్క పూలతో తీర్చిదిద్దిన బతుకమ్మలతో పాఠశాల ప్రాంగణం పుష్పవనంగా ఆవిష్కృతమైంది.అనంతరం బతుకమ్మలను సమీప నీటి కొలనులో నిమజ్జనం చేశారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ముత్తినేని సోమేశ్వరరావు, కరస్పాండెంట్ ముత్తినేని జయప్రకాష్ లు మాట్లాడుతూ.....బతుకమ్మ ప్రకృతి పండగ అని, సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీక అని తెలిపారు. ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయత, భక్తి భావనలు బతుకమ్మ పండుగలో నిబిడీకృతమై ఉంటాయని గుర్తు చేశారు. ప్రపంచంలో పూల పండుగ జరుపుకునే ఏకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మంజుల, విజయలక్ష్మి, కవిత, కల్పన, కోమల, శారద, కృష్ణవేణి, శ్రావణి, ధనలక్ష్మి, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నేత్రనిధి ఆధ్వర్యంలో నేత్రాలు సేకరణ

**కేసముద్రం, అక్టోబర్ 12(మనం న్యూస్):** తాళ్లాపుసపల్లి గ్రామంలో బుధవారం రోజున రాచర్ల వెంకటమ్మ (82 )అనారోగ్యంతో మృతి చెందగా ఖమ్మం నేత్ర నిధికి కుటుంబ సభ్యులు సమాచారం ఇవ్వడంతో నేత్ర సేకరణ నిపుణులు యం నాగేశ్వరరావు కుటుంబ సభ్యుల అంగీకారంతో నేత్రాలను సేకరించారు. నేత్రాల ద్వారా ఇద్దరు అందులకు చూపు వచ్చే అవకాశాలు ఉన్నాయని నేత్ర నిధి ప్రతినిది ఆర్ ఏ పద్మనాభం తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా నేత్రాలు దానం చేసి అందులకు చూపు ప్రసాదించవలసిందిగా కోరారు.



# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో భారీ చేరికలు

## పార్టీలోకి ఆహ్వానించిన ఝాన్సీ రెడ్డి

**పెద్దవంగర, అక్టోబర్ 12(మనం న్యూస్):** గులాబీ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోనికి భారీ వలసలు జరిగాయి, గురువారం మండలం లోని చిన్నవంగర గ్రామం నుండి ఎఫ్ఎసిఎస్ వైస్ చైర్మన్ భర్త ఉపేందర్ రెడ్డి తోపాటు మరి



కొంతమంది బిఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు, అదేవిధంగా పోచంపల్లి గ్రామానికి చెందిన మరికొంతమంది బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు, ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని బిఆర్ఎస్ పాలనతో విసిగిత్తిపోయారని అన్నారు,

# అవసరార్థులను ఆదుకోవాలి

**తొర్రూరు, అక్టోబర్ 12 (మనం న్యూస్):** అవసరార్థులను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని లయన్స్ క్లబ్ రీజియన్ చైర్ పర్సన్ డాక్టర్ వి. శారద, జోన్ చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి అన్నారు.లయన్స్ క్లబ్ ఆఫ్ సేవాతరుణి అధ్యక్షురాలు వజినపల్లి



శైలజ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని పత్తేపురం గ్రామంలో దివ్యాంగునికి వీల్ చైర్ ను అందజేశారు. ఈ సందర్భంగా శారద, నాగావాణిలు మాట్లాడుతూ... సామాజిక సేవా కార్యక్రమాలకు చేయూత అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడం బాధ్యతగా భావించాలని కోరారు. సామాజిక సేవే లక్ష్యంగా సేవాతరుణి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి శ్రీదేవి రెడ్డి ప్రతినిధులు శ్రీదేవి, వాణి యాకయ్య, ఉమ, సాయి తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన కల్పించిన జిల్లా జడ్జి మౌనిక

**గార్ల, అక్టోబర్ 12( మనం న్యూస్):** ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కల్గి ఉండాలని కేసుల పాలు కావద్దని జీవితాలను నాశనం చేసుకొవద్దని మహబూబాబాద్ జిల్లా ప్రిన్సిపిల్ జూనియర్ జడ్జి పి.మౌనక అన్నారు. గురువారం సుప్రీంకోర్టు హైకోర్టు ఆదేశాల మేరకు స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో గార్ల ఎస్ఐ బానోత్ వెంకన్న ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన చట్టాలపై అవగాహన సదస్సులో జడ్జి మౌనిక ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆడపిల్లలకు18 ఏండ్లు నిండ కుండ వివాహం జరపాలని ప్రయత్నిస్తే తల్లిదండ్రులపై పెళ్ళికి వచ్చిన వారిపై కూడ చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. చిన్న పిల్లలపై మానసికంగా కాని శారీరకంగా వత్తిడి చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మైనర్లపై అత్యాచారానికి పాల్పడితే పోక్సో చట్టం ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జడ్జి అన్నారు.వెహికిల్ యాక్ట్ ప్రకారం వహన దారుడు తప్పనిసరిగా




సరైన బండి కాగితాలు హెల్మెట్ కలిగి ఉండాలని డ్రంక్ డ్రైవ్ కేసులలో ఎవతన్న పట్టుబడుతే 10 వేల రూపాయల జుర్మాన విధించడం జరుగుతుందని పలు రకాల చట్టాలపై జిల్లా జడ్జి మౌనిక ప్రజలకు అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లీగల్ అడ్వకేట్ డి.నాగేశ్వరరావు, యాదగిరి,శ్రీనివాస్, సునిత, రాజమౌలి, ఉషా, కృష్ణారెడ్డి, గార్ల ఎస్ఐ బానోత్ వెంకన్న పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# ఆయుర్వేదిక్ వైద్య శిబిరం

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఆయుర్వేదిక్ వైద్యాధికారి కుమారస్వామి

**కరకగూడెం, సెప్టెంబర్ 12 (మనం న్యూస్):** ప్రభుత్వ ఆయుర్వేదిక్ వైద్యాధికారి కుమారస్వామి అధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం కరకగూడెం, గ్రామపంచాయతీలోనీ బర్లగూడెం. కరకగూడెం, గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.సుమారు 75 రోగులను పరీక్షించి మందులు పంపిణి చేసినట్లు తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాచి చల్లార్చిన నీటిని తాగాలని ప్రజలకు సూచించారు. పురాతన కాలం నుండి వస్తున్న వైద్యం ఆయుర్వేదిక్ వైద్యం అని ప్రతి ఒక్కరూ ఆయుర్వేదిక్ వైద్యం చేయించుకోవాలని ప్రభుత్వం అన్ని రకాల జబ్బులకు మందులు అందిస్తుందని ప్రజలు సద్వినియోగం




చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్ఓ శ్రీనివాసరావు, వైద్య సిబ్బంది ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# వైరా మండలంలో పర్యటించిన బాణోత్ మదన్ లాల్

**వైరా రూరల్, అక్టోబర్ 12(మనం న్యూస్):** వైరా మండలంలో గురువారం వైరా బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి మాజీ శాసనసభ్యులు పర్యటించారు గన్నవరం గ్రామంలో మాజీ సర్పంచ్ కోరా వెంకటేశ్వర కూతురు నామాల రమ గుండెపోటుతో మరణించిన తెలుసుకొని అక్కడికెళ్లిన మదన్ లాల్ నామాల రామా చిత్రపటానికి నివాళులర్పించి రమా కూతురులను తండ్రి కోరే వెంకటేశ్వర్లు ఓదార్చారు, ఆదైర్య పడకండి ఆడపిల్లలకి అండగా ఉంటానని మదన్ లాల్ తెలిపారు. అనంతరం గ్రామంలో పర్యటించిన మదన్ లాల్ పలువురుని పరామర్శించారు. గన్నవరం గ్రామంలో ఏలూరు సత్యనారాయణ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. గరికపాడు గ్రామంలో పంతంగి పరామర్శించారు తేలూరు మహేష్ ను పరామర్శించారు ,అనారోగ్యంతో ఉన్న ఐలూరు వెంకటేశ్ రెడ్డి పరామర్శించారు, ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన బొమ్మ ఉపేందర్ కుటుంబాన్ని పరామర్శించారు ,అనారోగ్యంతో బాధపడుతున్న పలువురు ను పరామర్శించారు, ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు మదన్ లాల్ భరోసా ఇచ్చారు, ఆపదలో అండగా ఉంటానని ఎప్పుడు నేను మీలో ఒక్కడిని మీ సొంత బిడ్డనని ఏ ఆపద వచ్చినా నాకు నేరుగా వివరించండి అని మదన్ లాల్ తెలిపారు .పలు చోట్ల స్వచ్ఛందంగా మహిళలు రోడ్డుపైకి వచ్చి



మదన్ లాల్ కు స్వాగతం పలికి అన్నా నువ్వే కావాలి నువ్వే రావాలి అంటూ మాట ముచ్చట నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి ,దిశ కమిటీ సభ్యులు కట్టా క్రిష్ణార్జునరావు,వర్తకసంఘం అధ్యక్షుడు కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరావు,శీలం వెంకట్రామరెడ్డి,మేడురి రామారావు,మాదినేని ప్రసాద్,,సాదం రామారావు,కొటా ఎలిషా,హనుమకొండ రమేష్,మేదరమెట్ల రాము,చల్లా మోహనరావు,గుజ్జర్లపుడి దేవ రాజు,కొణతలపల్లి సుబ్బారావు,, మొండెం క్రిష్ణంరాజు,క్రిష్ణా రెడ్డి,వెంకన్న,మతంగి శ్రీనివాస్ రావు, తర్నరాజు,గిరి,పారుపల్లి నాగం,అక్కిశెట్టి వెంకటేశ్వర్లు కామినేని శ్రీనివాస్ రావు,కనక రత్నం,నారపోగు కిరణ్,ఇలాసాగరం నరేష్ తదితరులు ఉన్నారు

# కార్యకర్తలే.. నా బలంః ఎమ్మెల్యే సండ్ర

**వేంసూరు అక్టోబర్ 11(మనం న్యూస్)ః** వేంసూరు మండలం పరిధిలోని కుంచపర్తి, బీరా పల్లి , వెంకట్రాపురం గ్రామాలలో పర్యటించిన ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకు ఘన స్వాగతం పలికారు. గూడూరు లో గౌడ సంఘం ఆధ్వర్యంలో స్వాగతం పలికి



ఇంటింటా ప్రచారాన్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తోనే అభివృద్ధి సాధ్యమని, గ్రామ అభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యేను అత్యధిక మెజార్టీతో గెలిపించు కుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు సండ్ర అభిమానులు పాల్గొన్నారు.

# పూలను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణది : హెచ్ఎం బి.మురళీధర్‌గౌడ్

**మరిపెడ, అక్టోబర్12(మనం న్యూస్):** భారత దేశంలోని అన్ని రాష్ట్రాల్లోకెల్లా తెలంగాణ రాష్ట్రం పూలను పూజించే గొప్ప సంస్కృతిని కలిగి ఉన్నదని గాలివారి గూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.మురళిధర్ అన్నారు. పాఠశాలలోఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాలను



ఉద్దేశించిన ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సంస్కృతి సాంప్రదాయాలకు నిలువుటద్దమని అన్నారు.ప్రకృతిని ,సంస్కృతి సంప్రదాయాలను పూజించే మన రాష్ట్రం తెలంగాణది అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జి వెంకన్న,ఫైజుద్దీన్,బాలు,లింగాల మహేష్ గౌడ్,విద్యార్థి,విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఓటు నమోదు పై ప్రచారం

**కారేపల్లి, అక్టోబరు 12 (మనం న్యూస్)ః** రాబోయే ఎన్నికలలో ప్రతి ఒక్కరు తమ ఓటును వినియోగించుకోవాలని లక్ష్యంలో భాగంగా మండలంలో నోడల్ అధికారి ఎం చంద్రశేఖర్ నేతృత్వంలో విస్తృతంగా ఓటు నమోదుపై ప్రచారం




చేస్తున్నారు. గురువారం కారేపల్లి లో పంచాయతీ సిబ్బంది కరపత్రాలు పంపిణీ చేశారు. ఇప్పటికే నమోదు చేసుకున్న ఓటరు తమ ఓటర్ ఐడిని, ఎన్నికల్లో ఓటు వేసే పోలింగ్ స్టేషను తెలుసుకునేందుకు అవసరమైన యాప్ అందరికీ అందుబాటులో ఉందన్నారు. ఫారం-6 ద్వారా కొత్త ఓటు నమోదు చేసుకోవచ్చని, పేరు, పుట్టిన తేదీ, ఇంటి నెంబరు, ఫోటో మొదలగు వాటిని ఫాట్చరుః-8 ద్వారా సరిచేసుకోవచ్చని వచ్చే సార్వత్రిక ఎన్నికలలో అందరూ ఓటేయలనే అంశాలతో కూడిన కరపత్రాలను విస్తృతంగా మండలంలో పంపిణీ చేస్తున్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన పూర్వ విద్యార్థులు

**దమ్మపేట, అక్టోబర్ 12(మనం న్యూస్)ః** దమ్మపేట మండలం దుర్గం గొల్లగూడెం గ్రామంలో హాస్టల్లో వంట మనిషిగా పనిచేస్తున్న తోట ముత్యాలు చనిపోవడంతో వారి కుటుంబాన్ని గురువారం ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు కుటుంబాన్ని



పరామర్శించారు. పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వజ్జా శ్రీనివాసరావు, ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ కో-ఆర్డినేటర్లు నియామకం

**బూర్గంపహాడ్, అక్టోబర్ 12 (మనం న్యూస్)ః** బూర్గంపహాడ్ మండల పరిధిలోని నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామానికి చెందిన పినపాక నియోజకవర్గ జనసేవకులు అయిన కొసన అంకబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావు ను పినపాక నియోజకవర్గం కో-ఆర్డినేటర్లు గా





నియమిస్తున్నట్లు ఉమ్మడి ఖమ్మం జిల్లా జనసేన పార్టీ ఇంచార్జ్ తాళ్లూరి శ్రీ రామ్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా పినపాక నియోజకవర్గ కో-ఆర్డినేటర్లు గా కొసన అంకబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావు ను నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కొసన అంకబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీ తమపై ఉంచిన నమ్మకం నిలబెట్టుకుంటామని, పినపాక నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ అవకాశం కల్పించిన జిల్లా ఇంచార్జ్ తాళ్లూరి రామ్ కి తెలంగాణ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు నేమూరి శంకర్ గౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.